జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 17 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 19 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హర్మూజ్ జలసందిపై చైనా మెలిక

### సైనిక చర్య నిలిపివేస్తే కలసివస్తాం

### అమెరికాకు స్పష్టంచేసిన డ్రాగన్

వాషింగ్టన్,మార్చి16(ప్రజాజ్యోతి): హోర్ముజ్ జలసంధిని రక్షించుకునేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు ముందుకు

మిగతా1 2లో..

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు..

### భారీగా పెరిగిన ముడి చమురు ధరలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లలో

మిగతా 2లో..

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

## ఆ మేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన

- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5లక్షల 72వేల కోట్ల పెట్టుబడులు
- హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని ఏదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన శుక్లా



హైదరాబాద్,మార్చి16(ప్రజాజ్యోతి): ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు మిగతా 2లో..

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం



- లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సీఎం, మంత్రులు
- మార్చి 31వరకు తెలంగాణ అసెంబ్లీ
- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- సమావేశాల నిర్వహణపై బీఏసీలో నిర్ణయం

హైదరాబాద్,మార్చి16(ప్రజాజ్యోతి): శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మిగతా 2లో..



## సమావేశాలకు ఎమ్మెల్యేలు హాజరుకావాల్సిందే

- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందరు డుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్‌మ్యాప్ లాంటిది
- కేసీఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,మార్చి16(ప్రజాజ్యోతి): శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం మిగతా 12లో..

## ప్రజలకిచ్చిన హామీలపై స్పష్టత ఏదీ?

- ఉద్యోగుల బకాయిలపై ప్రస్తావన లేదే!
- గవర్నర్ ప్రసంగంపై బీజేపీ పెదవి విరుపు

హైదరాబాద్, మార్చి16(ప్రజాజ్యోతి): గవర్నర్ ప్రసంగంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఎలాంటి ప్రస్తావన లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రైతుల ఇబ్బందులు, ఉద్యోగాల మిగతా 12లో..

## గవర్నర్ ప్రసంగం డొల్ల..


- చిత్తు కాగితంతో సమానం
- కొత్త గవర్నర్‌తో అబద్ధాలు చెప్పంచిన కాంగ్రెస్
- ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేకుండా చేశారు
- మహిళలకు ఇస్తామన్న 2500 హామీ ఏమయ్యింది?
- గవర్నర్ ప్రసంగంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు
- గన్‌పార్క్ వద్ద అమరులకు కేటీఆర్ నివాళి

హైదరాబాద్,మార్చి16(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నూతన గవర్నర్ ప్రసంగం లో అబద్ధాలు పలికించారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం మొత్తం డొల్ల అని, చిత్తు కాగితంతో సమానమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో మిగతా 12లో..

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు..

## నివాసంలో లేని లబ్దిదారులకు నోటీసులు

- అక్రమార్కులకు ఏప్రిల్ 30వరకు గడువు ఇస్తున్నాం
- అనర్హుల స్థానంలో అర్హులకు కేటాయిస్తాం
- క్యూర్ పరిధిలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు
- క్యూర్ పరిధిలో హౌసింగ్‌పై మంత్రి పొంగులేటి సమీక్ష






హైదరాబాద్,మార్చి16(ప్రజాజ్యోతి): హైదరాబాద్,రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా స్థలాలను గుర్తించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని దీనికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూం ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ మిగతా 12లో..

## జనాభా ప్రాతిపదికన బీసీలకు కేటాయింపులు

### ఉప ముఖ్యమంత్రి భట్టితో బీసీ మంత్రుల భేటీ



హైదరాబాద్,మార్చి16(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్‌లో కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహేష్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. బీసీ ప్రైవేట్ బిల్‌పై కూడా చర్చ జరిగింది. తెలంగాణ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సోమవారం సమావేశం అయింది. సమావేశం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతలకు దిశా నిర్దేశర చేశారు. అసెంబ్లీ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఏదో ఒక సాకు చెప్పి సభ్యులు గైర్హాజరు కావద్దని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అన్ని రాష్ట్రాల్లోనూ గ్యాస్ నిల్వలు

### వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన

న్యూఢిల్లీ,మార్చి16(ప్రజాజ్యోతి): వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సరఫరా చేస్తామని కేంద్రం స్పష్టం చేసింది. అన్ని రాష్ట్రాల్లో ఎల్పీజీ స్టాక్ ఉందని తెలిపింది. హర్మూజ్ దగ్గర భారత నౌకలన్నీ క్షేమంగానే ఉన్నాయని, శివాలిక్ నౌకలో మిగతా 12లో..

## హైదరాబాద్ నార్సింగ్‌లో దారుణం

### ఆరేళ బాలికపై కామాంధుడి అత్యాచారం.. హత్య

హైదరాబాద్,మార్చి16(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో దారుణం చోటుచేసుకుంది. ఓ కామాంధుడు.. ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేశాడు. ద మిగతా 12లో..

## కవి నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు

### కరోనా కష్టాలపై రాసిన అనిమేషకు గాను అవార్డు ప్రకటన

### సిధారెడ్డికి అవార్డుపై సాహితీవేత్తలు, కేసీఆర్, కేటీఆర్ హర్షం



హైదరాబాద్,మార్చి16(ప్రజాజ్యోతి): తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు 2025 లభించింది. ఆయన కవితా సంపుటి 'అనిమేష' లో కరోనా కాలంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను హృద్యంగా చిత్రీకరించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గా, మంజీరా రచయితల సంఘం ద్వారా తెలుగు సాహిత్యానికి కొత్త ఊపునిచ్చి, తెలంగాణ ఉద్యమానికి తన కవిత్వం ద్వారా గొప్ప సహకారానిచ్చిన ఆయన తెలంగాణ సాహిత్యానికి గర్వకారణం. నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గా పనిచేశారు. తన కలం ద్వారా తెలంగాణ సంస్కృతి, ఆత్మ, జీవన విధానాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణ సాహిత్యానికి అగ్రగామిగా నిలిచారు. ఆయన రచనలు కేవలం కవిత్వం మాత్రమే కాక, తెలంగాణ జీవితం, ప్రజల సమస్యలు, ఉద్యమం వంటి అంశాలను స్పష్టంగా ప్రతిబింబిస్తాయి. మెదక్ జిల్లా కేంద్రంగా 'మంజీరా రచయితల సంఘం' స్థాపించి, ఎందరో వర్ధమాన కవులను, రచయితలను ప్రోత్సహించారు. మిగతా 12లో..

# సంపాదకీయం

## మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం

దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షియల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి క ట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్టె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తు న్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024–25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్ల)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40–45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేందప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

## సోఫాల తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్,మార్చి16(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని ఫలక్‌నుమా ప్రాంతంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో భారీ నష్టం జరిగింది. ఈ అగ్నిప్రమాదంలో దుకాణాల్లో ఉన్న ఫర్నిచర్ వస్తువులు, సోఫాలు, ఇతర సామగ్రి దగ్ధమయ్యాయని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా అనే విషయంపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. ఫలక్‌నుమా ఫరూఖ్‌నగర్‌లోని బస్‌డిపో సమీపంలో ఉన్న సోఫాల తయారీ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం నెలకొంది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సోఫాల తయారీ షాపులో మొదలైన మంటలు వేగంగా వ్యాపించాయి. అక్కడ ఎక్కువగా ఫోమ్, చెక్క సామగ్రి, ఫర్నిచర్ వస్తువులు ఉండటంతో మంటలు వేగంగా విస్తరించాయి. సోఫాల తయారీ దుకాణంలో ప్రారంభమైన మంటలు పక్కనే ఉన్న ఫర్నిచర్ షాపు, ఇతర చిన్న దుకాణాలకు కూడా వ్యాపించాయి. దీంతో అక్కడి వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. కొన్ని దుకాణాల నుంచి వస్తువులను బయటకు తీసి నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు స్థానికులు కూడా మంటలను ఆర్పేందుకు సహకరించారు. మంటలను నియంత్రించేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు.

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు



కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్‌ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్‌ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్‌ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ చుట్టూ ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్‌ఆర్‌ఆర్, ఓఆర్‌ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు.
ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్–2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్‌ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం. 23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం.
స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు.
అయితే శాసనసభలో బీఆర్‌ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్‌ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన సమాజానికి వారు చేసిన అసమాన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై




'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది.
అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది.
అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్‌ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

## హర్మూజ్ జలసందిపై చైనా మెలిక

మొదటిపేజీ తరువాయి..

రావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపునకు చైనా స్పందించింది. హోర్ముజ్ రక్షణ కోసం ముందుకు వస్తామని, అయితే ముందుగా పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని చైనా షరతు పెట్టింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఓ ప్రకటన విడుదల చేశారు. పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, ప్రాంతీయ శాంతి, స్థిరత్వం దెబ్బతింటున్నాయని లిన్ జియాన్ అన్నారు. ఉద్రిక్తతలు పెరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అమెరికాకు ఆయన సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధ్యమవుతుందని అన్నారు. అందుకోసం అన్ని దేశాలు కలిసి ముందుకు రావాలని సూచించారు. మార్చి నెల చివర్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించాల్సి ఉంది. ప్రస్తుతం ట్రంప్ బీజింగ్ పర్యటన గురించి అమెరికాతో చర్చలు జరుగుతున్నాయని లిన్ జియాన్ అన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపరుచుకోవడంలో ట్రంప్ పర్యటన కీలకం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చైనా పర్యటన గురించి ట్రంప్ తాజాగా మాట్లాడుతూ.. హోర్ముజ్ జలసంధి రక్షణ విషయంలో చైనా సమాధానాన్ని బట్టి తన పర్యటన షెడ్యూల్ ప్రకారం ఉంటుందా.. వాయిదా పడుతుందా అనే విషయంలో నిర్ణయం తీసుకుంటానన్నారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు..

మొదటిపేజీ తరువాయి..

భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇంధన రవాణాకు అంతరాయం కలుగుతున్న కారణంగా ముడిచమురు ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికాలు దాడులు కొనసాగించడం తో ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ చమురు ధరలు మరోసారి 100 డాలర్లను దాటాయి. బ్యారెల్ ధర 106 డాలర్లకు చేరుకోగా,ధర సుమారు 2.6 శాతం పెరిగి 101 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇరాన్‌పై దాడులు ప్రారంభమైన తర్వాత చమురు మార్కెట్లలో గణనీయమైన పెరుగుదల నమోదై, ధరలు దాదాపు 40 శాతం వరకు పెరిగి 2022 తర్వాతి గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇంధన రవాణా భద్రతను కాపాడేందుకు ప్రపంచ దేశాలు కలసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ దేశాలతో చర్చలు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం 9:43 గంటల సమయానికి 330 పాయింట్లు పెరిగి 74,894 వద్ద ఉండగా, 50 106 పాయింట్లు లాభపడి 23,257 వద్ద ట్రేడవుతోంది. గత వారం భారీ పతనం తర్వాత కనిష్ఠ స్థాయిల వద్ద మదుపర్లు కొనుగోళ్లు ప్రారంభించడంతో మార్కెట్లు కొంత కోలుకున్నాయి. షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

## కటక్ ఆస్పత్రిలో దారుణం

### ఐసియులో చెలరేగిన మంటలు
### పదిమంది రోగుల దుర్మరణం

భువనేశ్వర్,ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి): ఒడిషాలోని కటక్ ఆస్పత్రి ఐసీయూలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకువెళ్లే క్రమంలో పలువురు సిబ్బందికి కూడా కాలిన గాయాలయ్యాయి. ఒడిశాలోని కటక్ సిటీ లోగల ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కటక్‌లోని ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ట్రామా కేర్ విభాగం ఐసీయూలో ఆదివారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది రోగులు దుర్మరణం పాలయ్యారు. మరో 11 మందికి గాయాలయ్యాయి. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మార్ఝి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు సీఎం ప్రకటించారు. అదేవిధంగా ఈ అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ తెల్లవారుజామున 2.30 నుంచి 3.00 గంటల మధ్య సమయంలో ప్రమాదం జరిగిందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. మంటలు చెలరేగగానే తాము రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశామని తెలిపారు. ఘటన సమయంలో ఐసీయూలో ఆ పక్కన ఉన్న వార్డులో మొత్తం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నారని, వారిని తరలిస్తుండగా అప్పటికే ఏడుగురు రోగులు ప్రాణాలు కోల్పోయారని, మరో ముగ్గురు తరలించే క్రమంలో మృతిచెందారిని ఐసీయూ సిబ్బంది వెల్లడించారు. ఐసీయూ నుంచి రోగులను తరలించే క్రమంలో సిబ్బందిలో కూడా 11 మంది గాయపడ్డారని తెలిపారు.

## రాఘవేంద్ర లిటిల్ హార్ట్స్ పాఠశాల విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన



**జన్నారం, మార్చ్ 16 (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హార్ట్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు సోమవారం రోజున మండల ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మండల ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలు మరియు అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో వివరంగా తెలియజేశారు. అలాగే అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా సరైన విధంగా ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే బయటకు ఎలా వెళ్లాలి, ఫైర్ ఎక్స్టింగ్విషర్ ను ఎలా ఉపయోగించాలి, అలాగే అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో భద్రతపై మరింత బాధ్యతను పెంపొందించారు. అగ్ని ప్రమాదంలో చిక్కుకొని శ్వాస అందని వారికి శ్వాస ఎలా అందించాలో చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది రవీందర్ రెడ్డి, చంద్రయ్య, ఉదయ్ కిరణ్, శ్రీనివాస్, రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజమే

### సర్పంచ్ బోడ శంకర్



**జన్నారం, మార్చ్ 16 (ప్రజాజ్యోతి) :** ఉద్యోగులకు బదిలీలు సహజమే అని జన్నారం మండలంలోని లోతొర్రె గ్రామ సర్పంచ్ బోడ శంకర్ అన్నారు.ఆ గ్రామ ఎంపీపీస్ లో ఉపాధ్యాయుని గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మయ్య బదిలీ కావడంతో ఆయనకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గత ఏడు సంవత్సరాల నుండి లోతొర్రె ఎంపీపీస్ గ్రామ విద్యార్థులకు ఎంతో మంచి చదువు నేర్పించి మారుమూల గిరిజన గ్రామ విద్యార్థులని జిల్లా స్థాయి వరకు తీసుకెళ్లడంలో లక్ష్మయ్య ఎంతో కృషి చేశారని అన్నారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య ను విద్యార్థులు దుఃఖంతో వీడ్కోలు పలుకుతూ శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండాడి ననేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు స్పందన, కుమార సమ్మీ, అంగన్వాడి టీచర్ కవిత, గ్రామస్తులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మాజీ డీసీసీ అధ్యక్షులు



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 16 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇంటి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని నూర్ నగర్ (వార్డ్-12)లో ఇంటి స్లాబ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, మాజీ ఎంపీపీ బాలేశ్ గౌడ్ పాల్గొని పనులను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పేదలకు గృహవసతి కల్పించడమే ఈ పథక లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్లు, రాపర్తి కార్తీక్, రాజంపేట వార్డ్ సభ్యుడు గులాం జావిద్, ఆసిఫాబాద్ మైనారిటీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేక్ ఆసద్, నూర్ నగర్ నాయకుడు జమీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షాహిద్ మరియు నూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై ఎన్‌డిఆర్‌ఎఫ్ అవగాహన సదస్సు



**ఖానాపూర్ మార్చి 16 (ప్రజా జ్యోతి) :** నేషనల్ టెస్టులర్ రెస్పాన్స్ ఫోర్స్ ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో అగ్రి ప్రమాదాలపై అవగాహన సదస్సును నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు ముఖ్యంగా కాటన్ పరిశ్రమలో తీసుకోవలసిన అగ్ని ప్రమాదాల భద్రత గురించి జాగ్రత్తల సంబంధించిన చేశారు వేసవికాలం సమర్పించినందున షార్క్ సర్కట్ తో పాటు ఇతర ఇతర గాలుల వల్ల బయట ఉన్న నిప్పు కణాలు పత్తిపై పడి భారీగా నష్టం వాటిలే పరిస్థితులు ఉన్నందున తగు జాగ్రత్తలు పరిశ్రమల కేంద్రంలో తీసుకోవాలని ఎన్ టి ఆర్ ఎఫ్ అధికారులు అన్నారు ఈ కార్యక్రమంలో మన్మోహన్ యాదవ్ శ్రీమతి లక్ష్మీ కుమారి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీవీ నరసింహారెడ్డి జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల కేంద్రం కాటన్ మిల్ కంపెనీ డైరెక్టర్ కేదార్నాథ్ కృష్ణ సంతోష్ తదితర సిబ్బంది కాటన్ మిల్ యజమానులు పాల్గొన్నారు.

## చాందా(టి)లో రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ



**అదిలాబాద్ టౌన్, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ మండలం చాందా(టి) గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మినీ వెజిటేబుల్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి (హెచ్. ఇ.ఓ) శైలజ మాట్లాడుతూ రైతులు వాణిజ్య పంటలతో పాటు కూరగాయల సాగు పై దృష్టి సారించాలని సూచించారు. తద్వారా అదనపు లాభం పొందవచ్చునని అన్నారు. ఒకే పంట వేయడం ద్వారా భూమిలో సారవంతం, చదును తగ్గి పంట దిగుబడి రాదు అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రసాద్, సర్పంచ్ కత్తూరి మంజూష- అఖిలేష్, మాజీ ఎంపీటీసీ ఆరె శివన్న, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీల అమలుకు డిమాండ్





**మంచిర్యాల రూరల్ మార్చి 16 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించింది.బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావు,జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు ఈకార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి,వృద్ధాప్య, వితంతు,ఒంటరి మహిళలు మరియు దివ్యాంగులకు పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం,రైతులకు రైతు భరోసా వంటి హామీలు అమలు కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకుని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. జిల్లాలో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రైతు భరోసా సకాలంలో అందకపోవడంతో రైతులు అప్పులపాలవుతున్నారని పేర్కొన్నారు.అలాగే వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు చేసిన పెన్షన్ దరఖాస్తులు ఇంకా మంజూరుకు నోచుకోలేదని,అర్హులైన వారందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇండ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని,భూ భారతి రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు,వీధి దీపాలు వంటి ప్రాథమిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నివాస, ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం జరుగుతుందని ప్రభుత్వ పథకాల కోసం ఇవి అవసరం కావడంతో నిర్ణీత సమయంలో జారీ చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు, బోట్ల సత్యనారాయణ,కస్తూరి నాగరాజు 12వ డివిజన్ కార్పొరేటర్,డా.ములుకాల కుమార్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు, బింగి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి,కర్రె లచ్చన్న, మెట్టుపల్లి జయరాం రావు, వైద్య శ్రీధర్,అంకం మనోజ్, నాంపల్లి శ్రీను,రాజేంద్రప్రసాద్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఐకేపీ వీవోఏలకు నిధులు పెంచాలి

- ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని 20 వేల వేతనం ఇవ్వాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా





**మంచిర్యాల, 16, మార్చి (ప్రజా జ్యోతి) :** ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వేతనాలు పెంచాలని కోరుతూ సోమవారం సీఐటీయు ఆధ్వర్యంలో ఐకేపీ వీవోఏ ఉద్యోగులు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగులు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయు) జిల్లా గౌరవ అధ్యక్షుడు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వీవోఏలకు రూ.20 వేల వేతనం అందిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. కనీసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనైనా వీవోఏలకు 20 వేల వేతనం చెల్లించేలా బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు.

ఐకేపీ వీవోఏ జిల్లా అధ్యక్షుడు కుంటాల కుమార్ మాట్లాడుతూ, గ్రామ సంఘాల పనితీరును మెరుగుపరిచేందుకు ప్రతి సంఘానికి ట్యాబ్‌లు, నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామ సంఘాల గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసి, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వీవోఏల వ్యక్తిగత ఖాతాల్లో ప్రతి నెలా వేతనాలు జమ చేయాలని తెలిపారు. వీవోఏలకు 20 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని , అర్హులైన వీవోఏలకు సీసీలుగా పదోన్నతులు ఇవ్వడంతో పాటు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వీవోఏల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏ జిల్లా కార్యదర్శి దుర్గం రాములు, జిల్లా కోశాధికారి పొట్ట పోశం, భీంరాజ్, రాజ్యలక్ష్మి, కవిత, మల్లీశ్వరి, సమ్మయ్య, వసంత, శ్రీనివాస్, సత్యనారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గని పెన్షనర్లకు 50 శాతం పెన్షన్ పెంపు డిమాండ్




- ఈ నెల 30న జంతర్ మంతర్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి
- మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపు

**మంచిర్యాల, 16, మార్చి (ప్రజా జ్యోతి) :** గత 28 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని బొగ్గు గని పెన్షనర్లకు కరువు భత్యంతో కలిపి కనీసం 50 శాతం పెన్షన్ పెంచాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో సంఘం లో సోమవారం సమావేశం నిర్వహించి, ఈ నెల 30న న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే అఖిల భారత బొగ్గు పెన్షనర్ల సంఘం ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. సమావేశంలో మాట్లాడిన నాయకులు 1998లో కుదిరిన ఒప్పందం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మార్కెట్ ధరల పెరుగుదల మేరకు కోల్ మైన్స్ పెన్షన్ పెంచాల్సి ఉన్నప్పటికీ, గత 28 సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా పెంపు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అనేక మంది బొగ్గు గని పెన్షనర్లు నెలకు 350 నుంచి 1000 లోపు మాత్రమే పెన్షన్ పొందుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అత్యల్ప పెన్షన్ కారణంగా అనేక మంది వృద్ధులు వైద్య సేవలు కూడా పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, పలువురు అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యపై గత 28 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు, ఆందోళనలు చేపట్టినా కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాలు సరైన స్పందన చూపలేదని విమర్శించారు. అదేవిధంగా సిపి ఆర్ ఎం ఎస్ --హెల్త్ కార్డు ద్వారా 25 లక్షల వరకు వైద్య సదుపాయం కల్పించాలని, 2016 నుంచే అమల్లోకి వచ్చిన గ్రాట్యుటీ సీలింగ్ 20 లక్షలు పెన్షనర్లకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 30న న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని సంఘం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగయ్య, కార్యదర్శి ఎన్. అంజయ్యతో పాటు నాయకులు ఆర్. రమేష్ లాల్, మురహరి, రమేష్, సూర్యం, కె. శంకర్, ఎం. రాజమల్లు, పులి కృష్ణ, ఏ. ప్రభాకర్, ముత్తె భానయ్య, దుర్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. "సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి... కరువు భత్యంతో కూడిన 50 శాతం పెన్షన్ పెంపుదల సాధించాలి" అంటూ నాయకులు నినాదాలు చేశారు.

# ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర గోవింద్ నాయక్ మృతి

- ఒకసారి స్వతంత్ర ,టిడిపి, టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మూడుసార్లు ప్రాతినిథ్యం
- ఎస్టి పట్టభద్రుడిగా న్యాయవాదిగా అంచలంచలుగా రాజకీయాల్లో ఎదిగిన నాయకులు



**ఖానాపూర్ మార్చ్ 16 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లంబాడ సామాజిక వర్గం నుండి పట్టభద్రుడుగా యువ న్యాయవాదిగా అంచలంచలుగా ఎదిగి మూడుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్యేగా గెలిచిన ఖానాపూర్ మాజీ శాసనసభ్యులు గోవింద నాయక్ సోమవారం మృతి చెందాడు 80 దశకంలో ఉత్సాహ యువకుడిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత మంచిర్యాల జిల్లా లింగాపూర్ కు చెందిన అజ్మీర గోవిందా నాయక్ తెలుగుదేశం పార్టీలో మొట్టమొదట టికెట్ ఆశించిన టికెట్ ఇవ్వకపోవడంతో అప్పుడు తనకున్న అనుచర వర్గం యువత తెలుగుదేశం అభిమానులు 1985లో ఇండిపెండెంట్గా నిలిపి తెలుగుదేశం హవాలో సైతం స్వతంత్ర అభ్యర్థిగా ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు గెలిపించారు తదుపరి 1994లో తెలుగుదేశం పార్టీ నుండి మరోసారి గెలిచి 2004లో కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో టిఆర్‌ఎస్ అభ్యర్థిగా మూడవసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వయసు మీరిన మేరకు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గతవారం తీవ్రంగా ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు స్వగ్రామమైన లింగాపూర్ గ్రామంలో నేడు మంగళవారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఖానాపూర్ నియోజకవర్గం తో పాటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనే మంచి నాయకుడిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన గోవిందు నాయక్ గ్రామ గ్రామాన ఆయన అభిమానులు ఉన్నారు ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వెలిబుస్తున్నారు.

## తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం



**జన్నారం, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** పీసిఆర్ ఫౌండేషన్ స్థాపించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తల సేమియా బాధితుల కోసం సోమవారం జన్నారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సుమారు 50 మంది దాతల నుండి రక్తం సేకరించారు. పీసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం అయిందని, ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, పొనకల్ సహకార సంఘం మాజీ చైర్మన్ అల్లం రవి, పొనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, నాయకులు ఫజాల్ ఖాన్, మున్వర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు ముత్యం రాజన్న, రజాక్,మోసిన్ ఖాన్, బిజెపి నాయకులు గోలి చందు, సందవేణి పవన్, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీలు ఏవీ? తక్షణమే అమలు చేయాలి

- తహశీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి



**దండేపల్లి, మార్చి 16(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ దండేపల్లి మండల బీజేపీ నాయకులు సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా, ప్రజలకు ఇచ్చిన ప్రధాన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి, కొత్త పెన్షన్ల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని వారు నిరసించారు. ధరణి సమస్యలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు రవి,గోపతి రాజయ్య,పత్తిపాక సంతోష్, ముత్తే అనిల్,దుమ్మని సత్తయ్య, శేఖర్, రాజేష్,వెంకటేష్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దందా పై ఉక్కు పాదం 9 మంది అరెస్ట్

- అక్రమ ఇసుక రవాణా నిల్వలపై కఠిన చర్యలు
- భైంసా ఇన్చార్జ్ ఏఎస్పి సాయికిరణ్



**బాసర, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై చట్టపరమైన చర్యలు తప్పవని బైంసా ఇంచార్జ్ ఏఎస్పీ సాయి కిరణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్పీ జానకి షర్మిల మార్గదర్శకత్వంలో జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై పోలీసులు కట్టు దిట్టమైన చర్యలు కొనసాగిస్తురని తెలిపారు. బాసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు, ఒక ఐచర్ వాహనం, ఒక జేసీబీ ఒక టూ వీలర్ ను పోలీసులు పట్టుకున్నరన్నరు. ధర్మాబాద్ ప్రాంతం నుంచి బాసర-నిజామాబాద్ వైపు ఈ అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఘటనలో మొత్తం 9 మందిని అరెస్ట్ చేయగా అందులో 5 గురిని రిమాండ్కు తరలిస్తున్నట్టు పేర్కొన్నారు. మిగిలిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయన్నారు. పట్టుబడిన ఇసుక విలువ సుమారు రూ. 1,01,400లుగా ఉంటుందన్నారు. ప్రాథమిక విచారణలో ఇసుక సరఫరా నిర్వహిస్తున్న వ్యక్తి ధర్మాబాద్ ప్రాంతానికి చెందిన షేక్ రౌఫ్ గుర్తించామన్నారు. ఇతనిపై గతం లో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కేసు, ఇతర కేసులు సైతం ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కి సహకరించిన ప్రతి ఒక్క పోలీస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ కిరణ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## ప్రజావాణి అర్జీలు వేగంగా పరిష్కరించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (ప్రజాజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 34 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన పెండింగ్ అర్జీలను సైతం వారంలోపు పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా ఏకకాలంలో ఇవ్వాలి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి డిమాండ్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 16( ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం రైతం గానికి యాసంగి సీజన్ కు సంబంధించిన రైతు భరోసా రూపాయలను ఏకకాలంలో రైతులకు చెల్లించాలని, రైతులు పండించిన పంటలకు మక్కా జొన్న, ఎర్రజొన్న ,చెరుకు పంటలకు కనీసం మద్దతు ధరలను అమలు చేయాలనె డిమాండ్ తో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో శ్రీధర్





గారికి వినతిపత్రం ఇవ్వడం అయినది ఈ సందర్భంగా అఖిలభారత రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ రైతాంగం బ్రతుకులు దినదిన గండంగా మారుతున్నాయి. ప్రభుత్వాలు సకాలంలో స్పందించడంలో విఫలమవుతున్నాయి. దీనివల్ల రైతాంగం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం సీజన్ ముగిసి యాసంగి (రబీ )సీజన్ అర్ధకాలం పూర్తయిపోయింది రైతులు అనేక ఇబ్బందులకు గురవుతూ విత్తనాలు, ఎరువులు ,ట్రాక్టర్ బాడుగలు, నాట్లు తదితర వ్యవసాయ ఖర్చుల నిమిత్తం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టుటకై ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీలకు తీసుకువచ్చి పెట్టుకుంటారు. ప్రభుత్వం రైతు భరోసా సకాలంలో ఇవ్వకపోవడంతో రాష్ట్ర రైతాంగం అప్పుల పాలై తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రతి సీజన్ కు సంబంధించి రైతు భరోసా రూపాయలను సకాలంలో వేయడం అత్యంత అవసరం ప్రస్తుతానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా డబ్బులను విడతల వారీగా విడుదల చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. తమరు ప్రకటించిన విడతలు పూర్తి కావడానికి పుణ్యకాలం గడిచి మళ్ళీ వానాకాలం సీజన్ మొదలవుతుందన్నారు. మూలిగె నక్కపై తాటికాయ పడ్డట్టు రైతాంగానికి ఊపిరి సలుపుపోకుండా పెట్టుబడులు పెట్టి గిట్టుబాటు ధర రాక ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మద్దతు లేక ప్రస్తుత మార్కెట్లో దళారులదే రాజ్యమైపోతుంది. కేంద్ర వ్యవసాయ ధరల నిర్ణయ కమిషన్ కేవలం ధరలు నిర్ణయించి చేతులు దులుపుకోవడం వరకే పరిమితం అవుతుంది. అమలు చేయడానికి సరిపడిన యంత్రాంగం లేకపోవడం వల్ల రైతాంగం భారీ నష్టాలకు గురవుతున్నారు అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను సకాలంలో చెల్లించి రైతాంకాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేస్ )జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి, కృష్ణయ్య, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, బి నారాయణ, బాలకృష్ణ, ఏ రాములు, సిరి దస్తప్ప, ఎడ్ల రాజు ఏఐకెపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, జిల్లా సహాయ కార్యదర్శి హాజీ,తదితరులు పాల్గొన్నారు.

## సెల్ పోన్ సైబర్ నేర వాళ్ల పట్ల జాగ్రత్త

కొల్లాపూర్ మార్చి 16 ప్రజా జ్యోతి
పెద్దకొత్తపల్లి మండల పరిధిలో ఉన్న చంద్రబండ తండా గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లింగాల బ్రాంచి వారిచే ఈ రోజు గ్రామ సర్పంచ్ కేళావత్ చిట్టి శంకర్ నాయక్ గారి అధ్యక్షతన మరియు ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గారుల ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన మరియు చైతన్య కార్యక్రమమును గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగింది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారి యన్ పాండు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో అందరికీ స్మార్ట్ ఫోన్ కలిగి అందరికీ బ్యాంకులలో ఖాతాలు కలిగి పోన్ పే గూగుల్ పే ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు.మన యొక్క పూర్తి వ్యక్తిగత సమాచారం మన ఖాత ద్వారా లింకై ఉన్నది.కావున సైబర్ నేర వాళ్లు మనకు పోన్ చేసి సమాచారం అడుగుతున్నారు.వారి పట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాలనీ మరియు చాలామంది పిల్లలు ఆన్ లైన్ గేమ్ కు చెడు అలవాట్లకు ఆకర్షితులు అవుతున్నారు.కావున వారి పట్ల తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు వేణుగోపాల్ లక్ష్మణ్ నాయక్ రాంలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గణనపై సంపూర్ణ అవగాహన అవసరం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి): జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా మొదట ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని,ఇందుకుగాను గణనపై సంపూర్ణ అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి చార్జ్ అధికారులు,అదనపు చార్జ్ అధికారులకు ఇండ్ల గణనపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జన గణన,ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరంలో మొదటి విడతలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలైజేషన్ పద్ధతిలో స్మార్ట్ ఫోన్ ద్వారా చేపట్టడం జరుగుతుందని,ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వివరాలు నమోదుచేసి ఇండ్ల జాబితా రూపొందిస్తారని తెలిపారు.ఈ ప్రక్రియను ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లు, చార్జింగ్ అధికారులు నిర్వహిస్తారని,చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు,అదనపు చార్జ్ అధికారులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో ఆయా ప్రాంతాల్లో ఉండే జనాభా ఆధారంగా బ్లాక్ లుగా విభజించుకొని గణన చేపట్టాల్సి ఉంటుందన్నారు.ప్రస్తుతం ఇండ్ల గణన పూర్తయితే 2027 ఫిబ్రవరిలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన 33 ప్రశ్నలను అడిగి వివరాలను నమోదు చేస్తారన్నారు.ప్రస్తుతం చేపట్టే గణన ఆధారంగానే భవిష్యత్తులో వివిధ వర్గాలకు ఆయా సందర్భాల్లో రిజర్వేషన్లు నిర్ణయించడం జరుగుతుంది.కాబట్టి గణనను పక్కాగా చేపట్టాల్సి ఉందన్నారు.జిల్లాలో సుమారు 1100 మంది ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లు అవసరమవుతారని,ఉపాధ్యాయులకు ఈ విధులు అప్పగించాలన్నారు.ఈ జనాభా గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో చేయాల్సి ఉన్నందున 2026-2027 సెన్సెస్ ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు.సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని,ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యచరణ ప్రకారం జాబితా రూపొందించాలని సూచించారు.శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే ట్రైనర్స్ ను అడిగి వెంటనే పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఆర్డిఓ శ్రీనివాసరావు,సెన్సెస్ ఆపరేషన్ జాయింట్ డైరెక్టర్ లాజర్,సిపిఓ పాపయ్య,ట్రైనర్ సుల్తాన్,సంబంధిత ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





## లక్ష్మీ ప్రసన్న గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు

- అకస్మిక తనిఖీల్లో బయటపడ్డ 300 సిలిండర్ల మాయజాలం
- పలు హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం
- కృత్రిమ కొరత సృష్టిస్తున్న లక్ష్మీ ప్రసన్న ఏజెన్సీ పై అధికారులకు నివేదిక అందజేస్తాం
- అచ్చంపేట తాసిల్దార్ సైదులు

నాగర్ కర్నూల్ మార్చి 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో తాసిల్దార్ సైదులు ఆదివారం రాత్రి పలు హోటల్లు పాస్ట్ ఫుడ్ సెంటర్ లపై ముప్పేట దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న 42 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న సంఘటన పట్టణంలో కలకలం రేపింది. సోమవారం లక్ష్మి ప్రసన్న గ్యాస్ ఏజెన్సీలో అకస్మిక తనఖీ లో భాగంగా గ్యాస్ ఏజెన్సీ గోదాంలో పరిశీలించగా.. రిజిస్టర్ లో 690 గ్యాస్ సిలిండర్లు స్టాక్ ఉన్నట్లు రిజిస్టర్లో పొందపరచగా దీనికి విరుద్ధంగా గోదాంలో 300 సిలిండర్లు మాయమైనట్టు తాసిల్దార్ సైదులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో తాసిల్దార్ సదువులు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ ప్రసన్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్టు స్పష్టంగా ఆధారాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పౌరసపర శాఖ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సంపాదన ధ్యేయంగా ఏజెన్సీ నిర్వాహకుడు, పాండు అక్రమ మార్గంలో లక్షల్లో సంపాదిస్తున్నాడని అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయని తాసిల్దార్ సైదులు అసహనం వ్యక్తపరిచారు. పట్టణంలో కూడా విచ్చలవిడిగా భారత్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా డొమెస్టిక్ సిలిండర్ లను పంపిణీ చేస్తున్నట్టు ఈ దాడుల్లో రుజువు అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ఏజెన్సీ పై జిల్లా ఉన్నత అధికారులతో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ఈ ఏజెన్సీ పై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ఫిర్యాదు చేస్తామన్నారు. అదేవిధంగా లక్ష్మి ప్రసన్న ఏజెన్సీ నిర్వాహకుడు పాండు నాయక్ ఏజెన్సీ ని అడ్డుపెట్టుకొని అక్రమ సంపాదనే లక్ష్యంగా, ఏజెన్సీ పరిధిలోని మండలాలకు సప్లై చేసే క్రమంలో ఇష్టానుసారంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తమ వద్దకు ఫిర్యాదులు వస్తున్నాయని ఆ కోణంలో కూడా దృష్టి సాధించి, ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టుతామన్నారు . ఆయన వెంట ఆర్ఐ శివ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు









## రైతులకు కొరత లేకుండా విత్తనాలు,ఎరువుల సరఫరా చేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి
### డిజిటల్ క్రాప్ సర్వే,ఫార్మర్ రిజిస్ట్రేషన్ పక్కాగా నిర్వహించాలి

గద్వాల మార్చి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి): రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని శివ శంకర్ ఆగ్రో ట్రేడర్స్ ఫర్టిలైజర్స్ షాప్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోందన్నారు.ఎరువుల స్టాక్ వివరాలను ప్రతి రోజూ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని,స్టాక్ బోర్డు ప్రకారం కచ్చితంగా నిల్వలు ఉండాలన్నారు.స్టాక్ లెక్కలలో తేడా వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్టాక్ వివరాలను ఖచ్చితంగా రిజిస్టర్లో నమోదు చేయాలనీ,ఎరువుల ధరలు ప్రభుత్వ నియమాల ప్రకారం ఉండాలన్నారు.అన్ని విక్రయాలు ఈ-పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరగాలని,లైసెన్స్ లేకుండా ఎరువుల అమ్మకాలు జరగకూడదని పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు తరచూ పెస్టిసైడ్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి,రైతులకు ఎరువుల కొరత ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ బస్తీ దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఇక్కడ నిల్వచేసిన మందులు,వైద్యసామగ్రిని సెంట్రల్ డ్రగ్ స్టోర్కు తరలించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి లోపల,పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు.అంతకుముందు గోనుపాడు శివారులో కలెక్టర్ పొలాలను సందర్శించి పంటల స్థితిగతులను పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడారు.డిజిటల్ క్రాప్ సర్వే,ఫార్మర్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,మండల వ్యవసాయాధికారి ప్రతాప్,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెంటనే ప్రారంభించాలి

వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తయ్యి నిరుపయోగంగా ఉన్న నూతన టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్సను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన వనపర్తి పట్టణంలో నిర్మించిన టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టౌన్ హాల్లో పెండింగ్లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నిధులు ఉన్నప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫర్నిచర్ సమకూర్చడం, సౌండ్ ప్రూఫింగ్ వంటి పనులను వెంటనే పూర్తి చేసి నెల రోజుల్లో టౌన్ హాల్ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. టౌన్ హాల్ నిర్మాణానికి గతంలో రూ.3.75 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్సను ఏప్రిల్ 1లోపు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దుకాణాలను వ్యాపారులకు లక్కీ డ్రా ద్వారా కేటాయించాలని, దరఖాస్తుల కోసం ప్రకటనలు విడుదల చేయాలని అధికారులకు తెలిపారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కూడా మార్కెట్ కాంప్లెక్స్కు తరలించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## మహిళలు విద్య, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

### - మహిళలు కుటుంబానికి వెన్నెముక: ఎస్పీ సునీత రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (ప్రజాజ్యోతి): మహిళలు విద్య, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం ఐడీఓసి సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ





వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ప్రతి మహిళ తన ఆరోగ్యంపై ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, 18 ఏళ్లు నిండకముందు బాలికలకు వివాహం జరిపితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. బాలికలు చదువు మధ్యలోనే మానకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని బాలికల భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వనజ, రాములమ్మలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మహిళలు కుటుంబానికి వెన్నెముకలాంటివారని, వారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం కూడా బలంగా ఉంటుందని అన్నారు. మహిళలకు ప్రతిరోజూ గౌరవం దక్కేలా సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళ ఉద్యోగులు, విద్యార్థినిలను కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి, డీఆర్డీవో ఉమాదేవి, జీసీడీవో శుభలక్ష్మి, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఆర్ఎంఓ రెడ్డి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఖాకీ అండతో 'ఇసుక సామ్రాజ్యం'..? భూత్పూర్లో సాండ్ మాఫియా అరాచకాలు

మహబూబ్నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పూర్ మండలంలో అక్రమ ఇసుక దందా మళ్లీ తలెత్తింది. స్థానికంగా సాండ్ మాఫియా అరాచకాలు రోజురోజుకు పెరుగుతుండగా, ఈ వ్యవహారంలో భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ పాత్రపై కూడా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసుల అండదండలతోనే ఇసుక మాఫియా బహిరంగంగా దోపిడీకి పాల్పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పాతమొల్గర గ్రామ పరిధిలో ఉన్న వాగుల నుంచి పట్టపగలే భారీగా ఇసుకను తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాపై దేవరకద్ర ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి గ్రామస్థులు సాక్ష్యాధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని చెబుతున్నారు.

ఫిర్యాదులను బుట్టదాఖలు చేస్తున్నారా..?::

అక్రమ ఇసుక రవాణాపై వచ్చిన ఫిర్యాదులను భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చినప్పటికీ, ఫిర్యాదులను పట్టించుకోకుండా బుట్టదాఖలు చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.





అంతేకాకుండా 100 నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసిన వారి వివరాలను ముందుగానే మాఫియాకు చేరవేస్తున్నారనే ఆరోపణలు కూడా గ్రామస్థులు చేస్తున్నారు. దీంతో ఫిర్యాదు చేసిన వారిపై మాఫియా గ్యాంగ్ బెదిరింపులకు దిగుతోందని వారు చెబుతున్నారు.

: పాతాళానికి చేరుతున్న భూగర్భ జలాలు ::

పాతమొల్గర, కప్పేట ప్రాంతాల్లో భారీగా ఇసుక తవ్వకాల కారణంగా వాగులు ఖాళీ అవుతున్నాయి. ఫలితంగా భూగర్భ జలాలు క్రమంగా తగ్గిపోతుండటంతో చుట్టుపక్కల వ్యవసాయ బావులు, బోర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి ఆధారమైన నేలలు కూడా ఇసుక మాఫియా దోపిడీకి బలవుతున్నాయని వారు చెబుతున్నారు.

:: మాఫియా బెదిరింపులు ::

అక్రమ ఇసుక రవాణాపై ఫిర్యాదు చేసిన వారిని మాఫియా బహిరంగంగానే బెదిరిస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. స్థానిక పోలీసుల అండ ఉందనే ధీమాతో మాఫియా సభ్యులు మరింతగా రెచ్చిపోతున్నారని వారు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

: ప్రజావాణిలో ఫిర్యాదు ::

భూత్పూర్ మండల పరిధిలోని పాతమొల్గర గ్రామ శివారులో వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని కప్పేట మల్లేష్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటున్న రైతులపై దాడులకు పాల్పడుతున్నారని కూడా ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు స్పందించి భూత్పూర్ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ ఇసుక దందాపై సమగ్ర విచారణ జరిపించి, మాఫియాకు అండగా నిలుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమంగా మొరం తరలింపు.. అధికారుల చర్యలు కోరుతున్న గ్రామస్థులు



**ఆత్మకూరు, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు జరిపి తరలిస్తున్నారంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు చేతివాటం చూపి సోమవారం ఈ తవ్వకాలు చేపట్టారని ఆరోపించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్ మొరం కొనుగోలు చేసి పనులు పూర్తి చేసిన తర్వాత రోడ్ల సైడ్లకు వేయాల్సి ఉంటుందని, కానీ దానికి బదులుగా ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు చేసి మొరం తరలించడం సరైంది కాదని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రజా పనుల పేరుతో సహజ వనరులను అక్రమంగా వినియోగించడం తగదని పలువురు ప్రశ్నించారు. ఇలా ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా తవ్వకాలు జరిపి మొరం తరలించడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో జరుగుతున్న ఈ అక్రమ తవ్వకాలపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతా రామ కల్యాణ తలంబ్రాలు

– పోస్టర్ ఆవిష్కరణ చేసిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ



**నర్సంపేట మార్చి16 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో లాజిస్టిక్స్ ద్వార భక్తుల ఇంటి వద్దకే భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండులో గల కార్గో, లాజిస్టిక్స్ ఆఫీస్ లో కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సతీష్ కార్గో ఏజెంట్స్ వద్ద 151/–రూపాయలు చెల్లించి బుకింగ్ రషీదు పొందగలరని తెలిపారు. శ్రీ సీతా రాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తారని తెలిపారు. భద్రాచలం లోని శ్రీ సీతా రాముల కళ్యానానికి వెళ్లలేని భక్తులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ రాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్, కొరకు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు 9704644543, 9989038476

## డిజే మోతలతో దడ దడ లాడుతున్న గుండెలు

– భయం భయంగా గ్రామాలు
– బిక్కు బిక్కు మంటున్నా ప్రజలు
– భయం భయంగా బ్రతుకులీడుస్తూన్న రోగులు
– బీటలు వారుతున్న గోడలు
– పాత గోడలు ఎప్పుడు కూలిపోతయో నని టెన్షన్ పడుతున్న ప్రజలు
– అర్ధరాత్రి అంకమ్మ శివాలు ఏంటి అని విసుక్కుంటున మండల మండల ప్రజలు
– ప్రాణాలను అరి చేతిలో పెట్టుకొని గుండెలు, ఎవరి గుండెలు ఎప్పుడు ఆగుతాయో అని భయం భయంగా బిక్కుబిక్క మంటూ బతుకుతున్నవృద్ధులు ,రోగులు.
– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
– డీజే లు పెట్టవద్ద నీ నిబంధనలు పెట్టిన గాలికి వదిలేస్తున్న అధికారులు
– ప్రజా సమస్యను బేఖాతర్ చేస్తున్న అధికారులు.
– డిజె సౌండ్స్ నియంత్రించాలనీ గద్దోలు పెడుతున్న రోగులు

**రాయపర్తి మార్చి 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని 40 గ్రామపంచాయతీల లో వివాహ ముహూర్తాల సమయం మార్చి నెల నుండి ప్రారంభము కాగా వివాహాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనీ పెళ్లిళ్లకు డీజేలు పెడుతున్నారు. రాత్రి వేళల్లో ఊరేగింపు పేరుతో డి జే మోతలతో గ్రామాలు దద్దరిల్లుతున్నాయి. ఇదేకాక టపాసులు మోతలు, తాతలు మారినా తలరాతలు మారలేదన్నట్లు ప్రభుత్వాలు మారుతున్న గ్రామాల పరిస్థితి అగమ్య గోచరంగా తయారు అయింది. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలోఉన్న డీజే నియంత్రణకు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ,సమస్యను పట్టించుకోకపోవడంతో అంతర్యం ఏమిటనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డిజె సౌండ్ లతో పండు టాకుల ,(వృద్దులు)గుండెల్లో రైళ్లు పరిగెడుతూన్నాయి. రాత్రి పది అయితే చాలు గంటల తరబడి తెల్లారే వరకు ఫుల్లుగా సౌండ్ పెట్టి గ్రామాలలోనీ కూడళ్లలో తిప్పుతూ కూడళ్ల వద్ద గంటల తరబడి నీ డీజే లు పెడుతూ తపాసులు కాలుస్తూ శబ్దం కాలుష్యాన్ని సృష్టిస్తున్నారు. దీంతో మండలంలోని గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకులు వెల్లదిస్తున్నారు. రాయపర్తి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు, గ్రామపంచాయతీ, శివాలయం, బొడ్రాయి, కనకమ్మ గడ్డ ప్రాంతాలలో గంటలు గంటలు చప్పులతో ప్రజలను ఇబ్బందులకుగురిచేస్తున్నారు.ఇదేమిటని ప్రశ్నిస్తే ఇస్తారాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ప్రజారోగ్యం పట్టించుకొనే నాదుడే కరువయ్యాడు అంటున్నారు. నేటి కాలంలో ఇంటింటి కోక రోగి ఉన్నాడు.షుగర్, బిపి, కొలెస్ట్రాల్, హృద్రోగులు,టిబి, రక్తహీనత లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. ప్రతిరోజు మందులతో సహాజీవనం వెల్లడిస్తున్నారు. రెక్కడితేనే గానీ డొక్కాడని కూలి నాలి చేసుకునే ప్రజలు ఉదయం నుండి సాయంత్రం వరకు పనులు చేసుకుని వచ్చి రాత్రి ఆరు ఏడు గంటలకి తిని నిద్ర పోవాలని అనుకున్న డీజే మోతలతో ఇబ్బందులు వస్తున్నాయి. నిద్ర పట్టక జనం అల్లాడుతున్నారు. గ్రామాలలోశాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలు ప్రశాంతమగ జీవనం సాగించేలా ప్రజప్రతినిధులు అధికారులు ఈ శబ్ద కాలుష్యాన్ని నివారణ కోసం డీజే లను నియంత్రించి పండుటాకులను రోగుల ప్రాణాలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై మండల స్థాయి అధికారులు, స్థానిక ఎస్సై పోలీసులు స్పందించి డీజే పాటలతో నాన ఇబ్బందులు పడి చావుకు దగ్గరవుతున్న వృద్ధులను రోగులను బలహీనుల రక్షించి ప్రజలకు సమస్యలు రాకుండాడి జేలను నియంత్రించి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పూర్తిస్థాయిలో డీజే లకు పర్మిషన్ ఇవ్వకుండా తొమ్మిది లోపే డిజె నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి
- కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



జిల్లా ఖజానా అధికారి అకవారం శ్రీనివాస్ కుమార్, టీఎన్జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఖజానా శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 17, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఖజానా శాఖ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం జిల్లా పరిపాలన––ట్రెజరీ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు చాహత్ బాజ్ పాయ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం మానవత్వానికి చేసే గొప్ప సేవలలో ఒకటని తెలిపారు. ఒక యూనిట్ రక్తం అనేక ప్రాణాలను కాపాడగలదని చెప్పారు. ముఖ్యంగా థలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు తరచూ రక్త మార్పిడి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. వేసవి కాలంలో రక్త కొరత ఎక్కువగా ఉండే నేపథ్యంలో యువత, సేవా సంస్థలు ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి.విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి.శ్రీనివాస్ రావు,

## అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో డ్రైవర్‌కు ట్రై సిటీ ఆటో యూనియన్ అండ



**కాజీపేట, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** బాపూజీ నగర్ ఆటో అడ్డాకు చెందిన ట్రై సిటీ ఆటో యూనియన్ సభ్యుడు, ఆటో డ్రైవర్ భూక్య వెంకటేష్ గత రెండు నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ పోషణ కూడా కష్టసాధ్యమైన పరిస్థితిలో ఉందని తెలిసిన వెంటనే ట్రై సిటీ ఆటో యూనియన్ స్పందించింది. యూనియన్ గౌరవ అధ్యక్షుడు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో తోటి ఆటో డ్రైవర్లు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమకు తోచినంత సాయం అందించారు. డ్రైవర్లు స్వచ్ఛందంగా కలిసి 50 కిలోల బియ్యం మరియు రూ.15,000 నగదు భూక్య వెంకటేష్ కుటుంబానికి అందజేసి తమ సహృదయాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు సిరిల్ లారెన్స్ మాట్లాడుతూ, "ఆటో డ్రైవర్లు సమాజంలో కష్టపడి జీవనం సాగించే వర్గం. రోజువారీ సంపాదనతో కుటుంబాలను పోషించే ఈ వృత్తిలో ఒక్కరోజు పని చేయకపోయినా

**50 కిలోల బియ్యం, రూ.15 వేల నగదు అందజేత**

కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడతాయి. అలాంటి సమయంలో ఒక డ్రైవర్ అనారోగ్యంతో బాధపడుతుంటే యూనియన్‌గా, సహోద్యోగులుగా మేము బాధ్యతగా భావించి సహాయం చేయడం మన కర్తవ్యం" అని తెలిపారు. ఆయన మరింతగా మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు కేవలం వృత్తి పరమైన సహచరులు మాత్రమే కాకుండా ఒక కుటుంబంలా ఉంటారని చెప్పారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు అందరూ కలిసి నిలబడటం ట్రై సిటీ ఆటో యూనియన్ యొక్క ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సంఘటన ఆటో డ్రైవర్ల మధ్య ఉన్న ఐక్యత, పరస్పర సహకారం ఎంత బలంగా ఉందో చూపిస్తోందన్నారు. అలాగే ప్రభుత్వం కూడా ఆటో డ్రైవర్ల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనారోగ్యంతో బాధపడుతున్న డ్రైవర్లకు వైద్య సహాయం, బీమా వంటి పథకాలను మరింత విస్తరించాలని ఆయన కోరారు. ఈ సహాయ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించిన ప్రతి ఆటో డ్రైవర్‌కు యూనియన్ తరపున సిరిల్ లారెన్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భూక్య వెంకటేష్ త్వరగా కోలుకుని తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రై సిటీ ఆటో యూనియన్ అధ్యక్షులు గడిపే శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి నర్మట మధుకర్ కోశాధికారి జెరిపోతుల వెంకటేశ్వర్లు సభ్యులు,. ఎర్ర రాజేష్ . కందుకూరి కృష్ణంరాజు. పప్పుల గోవర్ధన్. గుణరాజు. బస్కే సురేష్ .అజయ్ కుమార్ .నందిపాక శంకర్ .గొడుగు కేశవులు.తూర్పు శరత్ .రాజు. రాజేందర్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన జనతా ట్రస్ట్ సభ్యులు

**నర్సంపేట మార్చి 16 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట, ఇటీవల ప్రమాదవశాత్తులో గాయపడి చికిత్స పొందుతున్న పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన ననుమాస వంశీ కృష్ణ కుటుంబాన్ని అజరా హాస్పిటల్లో పరామర్శించి, 20,000/ రూపాయలు అందించి మరియు నర్సంపేట పట్టణానికి చెందిన శివరాత్రి వెంకటేష్ కుటుంబాన్ని గార్డియన్ హాస్పిటల్‌లో పరామర్శించి, 20,000/ రూపాయలు అందించి,అక్కడ హాస్పిటల్ వైద్య బృందంతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని,ఆ కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇచ్చిన జనతా ట్రస్ట్ చైర్మన్ డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, ట్రస్ట్ మెంబర్స్ బాదం రంజిత్,వజినపెల్లి విజయ్, మాదారపు సుజిత్, ఓరుగంటి రాజు,తనుగుల అంబేద్కర్,అచ్చ దయాకర్, గుర్రపు నరేష్, జుర్రు రాజు, చించెట్టి క్రాంతి, దుంకదువ్వ రంజిత్, కొంకిస విఘ్నేష్, ఎర్ర రాజు, తిమ్మాపురం శివ గారు, ఖలీల్, గోస్కుల సందీప్ తదితరులు.



## ప్రాణాలు మళ్లీ వస్తాయా....? జీతాలు ఈ నెల కాకపోతే వచ్చే నెలలో వస్తాయి..

**కానీ ప్రజల ప్రాణాలతో ఆటలాడటం ఎందుకు..?"**




**పర్వతగిరి, మార్చి 17, (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలంలోని గ్రామాల్లో ప్రజలకు అందించాల్సిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు పూర్తిగా గాలికొదిలేయడం పట్ల మండల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధుల నివారణ, కుటుంబ నియంత్రణ, మాతా–శిశు ఆరోగ్యం, పోషణ, అంటువ్యాధుల నియంత్రణ వంటి ముఖ్యమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముఖ్య బాధ్యత. కానీ పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మాత్రం ఈ కార్యక్రమాలు పేరుకే మిగిలిపోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆరోగ్య సిబ్బంది చాలా కాలంగా అలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఫలితంగా అనేక గ్రామాల్లో ప్రజలు ప్రాథమిక ఆరోగ్య విషయాలపై సరైన సమాచారం లేక ఇబ్బందులు పడుతున్నారని అంటున్నారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు కూడా పెద్ద సమస్యలుగా మారే పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "జీతాలు ఈ నెల రాకపోతే వచ్చే నెలలో వస్తాయి కానీ ఒకసారి ప్రాణాలు పోతే మళ్లీ వస్తాయా?" అంటూ ప్రజలు అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించి అంత కీలకమైన అవగాహన కార్యక్రమాలు ఎందుకు నిలిచిపోయాయో స్పష్టంగా చెప్పాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఎందుకు నిర్వహించడం లేదో, దీనికి అసలు కారణం ఏమిటో, బాధ్యులు ఎవరో బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిధులు, పథకాలు ఉన్నప్పటికీ అవి క్షేత్రస్థాయికి ఎందుకు చేరడం లేదని కూడా ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితిపై వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సమగ్రంగా పరిశీలించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని అధికారులు తరచూ చెబుతుంటారు. అయితే పర్వతగిరి మండలంలో మాత్రం ఆ మాటలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయా అన్న ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో పెద్దగా వినిపిస్తోంది. గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించకపోతే ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

## పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దు

**ఇంచార్జ్ సీడీపీఓ ఉమాదేవి**



**ఆత్మకూరు, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీలు మరియు బాలింతలకు అందించే పౌష్టికాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని ఇంచార్జ్ సీడీపీఓ ఉమాదేవి సూచించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలో అందుతున్న సేవలు, పోషకాహారం పంపిణీ విధానం, హాజరు నమోదులు తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాలలో నిర్వహిస్తున్న పలు రికార్డులను ఆమె పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. చిన్నారుల ఆరోగ్యవృద్ధి, గర్భిణీలు మరియు బాలింతల పోషణ కోసం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సరైన విధంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు సమయానికి ఆహారం అందించడం, పరిశుభ్రత పాటించడం, పోషకాహారం నాణ్యతను కాపాడడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా కేంద్రాలకు వచ్చి అందించే సేవలు, పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు కేంద్రాలు సమయానికి ప్రారంభమై, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పుష్పనీల తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశం గౌడ్‌కు సేవారత్న జాతీయ అవార్డు

**బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సదస్సులో సత్కారం**



**పరకాల, మార్చి 17, (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా సేవారత్న జాతీయ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో మార్చి 15న జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. కరోనా కాలంలో ప్రజలకు సేవలు అందించడం, పేదల కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ జి. విష్ణువర్ధన్‌తో పాటు ఆరు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే వ్యాఖ్యలపై దూప దీప నైవేద్య అర్చక సంఘం నిరసన

**దూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ**



**హనుమకొండ మార్చి 16 (ప్రజా జ్యోతి) :** తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మండల సామెల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ నాయకత్వం వహించారు. అనంతరం అర్చక సంఘం ప్రతినిధులు తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు అర్చక వర్గాల మనోభావాలను దెబ్బతీశాయని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలను వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అన్నంబొట్ల పనికుమార్ శర్మ, మంత్రమూర్తి ప్రసాద్ శర్మ,శ్రీరామ శర్మ, గౌరవ సలహాదారు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, కోశాధికారి హరికృష్ణ శర్మ, సభ్యులు శంకర శర్మ, గోవింద మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: బండి రజనీ కుమార్**



**హసన్‌పర్తి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని భైరన్‌పల్లి గ్రామంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒక ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. గ్రామానికి చెందిన కోలా నాగరాజు ఇంట్లో మధ్యాహ్నం సుమారు పన్నెండు గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇల్లు కాలిపోయింది.

ఈ ప్రమాదంలో బీరువాలో ఉన్న సుమారు మూడున్నర లక్షల రూపాయల నగదు, ఒక తులం బంగారం, ఒక తులం వెండి, భూమికి సంబంధించిన పత్రాలు, బట్టలు మరియు గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. దీంతో బాధిత కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనపై స్పందించిన స్థానిక నాయకుడు బండి రజనీ కుమార్ ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అలాగే కుటుంబానికి ధైర్యం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. ఘటన స్థలాన్ని స్థానిక సర్పంచ్ కల్లెబోయిన సురేందర్‌తో పాటు రెవెన్యూ అధికారులు పరిశీలించారు. పరిశీలించిన వారిలో ఎమ్మార్వో, రెవెన్యూ అధికారి కుమార్, గ్రామ కార్యదర్శి వెంకన్న, ఉద్యమ నాయకుడు రాజేందర్ తదితరులు ఉన్నారు.

## చదువే నీ భవిష్యత్తు ఆయుధం

### లక్ష్యం పెద్దది పెట్టుకోండి.. విద్యార్థులకు ఎస్పీ సూచనలు

తుంగతుర్తి, మార్చి 16,(ప్రజా జ్యోతి): విద్యార్థుల భవిష్యత్తుకు చదివే ఆయుధమని, లక్ష్యం పెద్దది పెట్టుకుని చదవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ విద్యార్థులకు సూచనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సోమవారం పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన జిల్లా ఎస్పీ విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు చేశారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే విద్యార్థులు కష్టపడి చదవాలని ఆయన సూచించారు. మంచి లక్ష్యాలను ఏర్పరుచుకుని పట్టుదలతో చదివితేనే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించగలరని చెప్పారు. చదువు మాత్రమే వ్యక్తిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే మార్గమని పేర్కొంటూ,




విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మాటలను గౌరవించి క్రమశిక్షణతో ముందుకు సాగితే సమాజానికి ఆదర్శంగా నిలవగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్న కుమార్, గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, తుంగతుర్తి, మందిరాల, నూతనకల్ ఎస్సైలు క్రాంతి కుమార్,ఎం వీరయ్య,నాగ రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్,పోలీసు సిబ్బంది, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, విద్యార్థులు,వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## యూరియా యాప్ ని రద్దుచేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, మార్చి 16, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసులో సిపిఎం మండల



కమిటీ సమావేశం కామ్రేడ్ కోరుట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న యూరియా యఫ్ ని రద్దు చేసి పాత పద్ధతిలో రైతులకు సరిపడా యూరియా సప్లై చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రేకతిరుపయ్య, బీరవల్లి సుధాకర్ రెడ్డి, బెల్లంకొండ హనుమయ్య, ఎస్కే సైదా హుస్సేన్, ఎస్కే మస్తాన్, సంపత్ పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుని కుటుంబానికి బియ్యం అందజేత

ఆలేరు మార్చి 16 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన గాదే గాని సిద్దయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సోమవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దివ్య మకర జ్యోతి కార్తీక్, ఉపసర్పంచ్ కొల్లూరి లతా నాగరాజు, ఉపాధ్యక్షులు చంద్రయ్య, సంజీవ, కార్యదర్శులు వెంకటేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, మండల సోషల్ మీడియా హరిబాబు, వాటి సభ్యులు భాస్కర్, పద్మ , మహేందర్, కర్ణాకర్, శేఖర్ ,జానీ ,ప్రసాద్ ,పద్మనాభం, మనీ, జస్వంత్ తదితరు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్యం విషయంలో డాక్టర్లు భరోసా కల్పించాలి

తుంగతుర్తి, మార్చి 16 (ప్రజా జ్యోతి): వైద్యం విషయంలో అనారోగ్యంతో వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలకు డాక్టర్లు భరోసా కల్పించి మంచి వైద్యాన్ని అందించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార క్రమ ంలో భాగంగా గ్రామంలోని పల్లె దవఖానను సందర్శించి డాక్టర్ మరియు సిబ్బందితో మాట్లాడి వసతులను



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో పల్లె దవఖానాల యొక్క ఆవశ్యకతను వారికి వివరించి అనారోగ్యంతో వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించి భరోసా కల్పించాలని సూచించారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ దవఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని వైద్య సదుపాయాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నరసింహారావు, ఎస్సైలు, పల్లె దావకాన డాక్టర్ రమ్య, గ్రామ ఆశా వర్కర్లు ఉన్నారు.

# జీవితం ఒక్కటే.. ఆదర్శవంతంగా జీవించాలి

**అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గుర్రై ఆర్థికంగా నష్టపోవద్దు**

**డిజిటల్ మని మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలి**

**తప్పులు చేసేవారిని సంస్కరించి నేరరహిత సమాజం నిర్మించాలి**

**తప్పుడు మార్గంలో నడిచే పిల్లలను తల్లిదండ్రులు హెచ్చరించాలి**

**రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి**

**మహిళలను గౌరించే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది**

**డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి**

**నల్లగొండ జిల్లా ఎస్పీ నరసింహ సూచనలు**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరాల నివారణపై అవగాహన సదస్సు**

తుంగతుర్తి, మార్చి 16(ప్రజాజ్యోతి): ఉన్నది జీవితం ఒక్కటేనని , మన గురించి పదిమంది గొప్పగా చెప్పుకునే విధంగా జీవించాలని, అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గుర్రై ఆర్థికంగా నష్టపోవద్దని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల, పోలీసు ప్రజా




భరోసా కార్యక్రమం లో భాగంగా నేర రహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై సోమవారం తుంగతుర్తి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో మండల పరిది లోని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు సమావేశం లో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని నేర రహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చిక్కోద్దని హెచ్చరించారు.డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించక పోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సిన, తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తప్పులు చేసే వారిని గుర్తించి నేర రహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనికోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు.చాలా మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారనీ,పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు. ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అని తెలిపినారు.అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి. తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు



అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. గ్రామ ప్రజలు రహదారి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి అని కోరారు.నేడు మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు.మహిళలను గౌరవించాలి అని కోరారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయి అన్నారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయనీ, మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం ప్రజలకు ఆట పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్న కుమార్, గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, తుంగతుర్తి, మందిరాల, నూతనకల్ ఎస్సైలు క్రాంతి కుమార్,ఎం వీరయ్య,నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్,పోలీసు సిబ్బంది, గ్రామ ఉప సర్పంచ్ వెలిశాల సరిత, వార్డు సభ్యులు, విద్యార్థులు,వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## చమురు సంక్షోభానికి మోడీ ప్రభుత్వమే కారణం: సీపీఐ

కొండమల్లేపల్లి, (ప్రజాజ్యోతి): కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే దేశంలో చమురు సంక్షోభం నెలకొన్నదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి విమర్శించారు. గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని, చమురు సంక్షోభాన్ని నివారించాలని, యుద్ధాలను ఆపాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దూరదృష్టి లేని విధానాలు అనుసరించడం వల్లే దేశంలో ఇంధన సంక్షోభం ఏర్పడిందన్నారు. వినియోగదారులను రక్షించాల్సిన ప్రభుత్వం ధరల భారాన్ని ప్రజలపై మోపిందని విమర్శించారు. ఎల్పీజీ ధరల పెరుగుదలతో సాధారణ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. గృహ సిలిండర్లపై రూ.60, వాణిజ్య సిలిండర్లపై రూ.115 పెంపుతో పాటు అనేక ప్రాంతాల్లో గ్యాస్ లభ్యత లేక ప్రజలు క్యూల్లో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ




వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధాల వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతుందనీ, ప్రపంచం శాంతియుతంగా ఉండాలని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పెరికేటి శేఖరాచారి, సోమ్లా నాయక్, పన్నల శ్రీనివాస్, కల్లు చరణ్ రెడ్డి, వీరస్వామి, ధర్మయ్య, వెంకటయ్య, యాదయ్య, నగేష్, మధు, ఏఐటీయూసీ నాయకులు ఆకులపల్లి వెంకటయ్య, శంకర్, హథీరాం, శ్రీను, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్వోకు మెమోరాండం అందజేశారు.

## ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలపై సిపిఎం బృందం పరిశీలన

### బడ్జెట్లో వైద్యానికి అధిక నిధులు కేటాయించాలి

మిర్యాలగూడ,మార్చి 16.( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక ఏరియా ఆసుపత్రిని సోమవారం సిపిఎం బృందం సందర్శించి రోగులకు



అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.ఆసుపత్రిలో పళ్ళు వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా ఆసుపత్రి సూపర్డెంట్ ను కలిసి రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకుడు డబ్బీకార్ మల్లేష్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ చుట్టుపక్కల ప్రాంతాలకు తగినట్టుగా ఆసుపత్రిలో సౌకర్యాలు అరకొరగా అందుతున్నాయన్నారు. సోమవారం నుండి జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో వైద్యానికి అధిక నిధులను కేటాయించాల ని డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రిలోని సౌకర్యాలను మెరుగుపర చాలని కోరారు. త్వరలో ఆసుపత్రిని ట్రామా సెంటర్ గా మార్చడం హర్షనేయమే కానీ దానికి కార్యాచరణ కావాల న్నారు. గత సంవత్సర కాలం నుండి రాష్ట్ర ప్రభుత్వం రోగులకు ఆరోగ్యశ్రీని అందించక పోవడం భాదాకారం అన్నారు. ఏరియా ఆసుపత్రికి వచ్చే ప్రజలు పేద వర్గాలకు చెందిన వారని, వారు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి వారికి ప్రభుత్వం వైద్య సహాయం అందించాలని కోరారు.ఆసుపత్రి నందు గత కొంతకాలంగా దంత వైద్యులు లేరని మంజూరైన స్పెషలిస్ట్ డాక్టర్లను వెంటనే పంపించాలని కోరారు. ఆసుపత్రిలో స్కానింగ్, సిటీ స్కానింగ్ గాని లేవని న్యూరో సర్జన్ పోస్టు మంజూరైనా వైద్యులను బదిలీ చేయలేదని వారు తెలిపారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న వారందరిని రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రాగిరెడ్డి మంగారెడ్డి, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి,జగదీష్ చంద్ర తదితరులు ఉన్నారు.

## నాగారం మండల నూతన తహసీల్దార్గా దేవేందర్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

నాగారం, ప్రజా జ్యోతి: నాగారం మండల తహసీల్దార్గా దేవేందర్ ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన గతం లో సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం లో డి సెక్షన్ సూపరిడెంట్ గా పని చేసి బదిలీ పై నాగారం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చారు.ఇక్కడ పనిచేసిన హరి కిషోర్ శర్మ సి సి ఎల్ ఏ కి బదిలీ పై వెళ్ళారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందేలా కృషి చేస్తానన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.మండల ప్రజలు తమ సమస్యలను నేరుగా కార్యాలయానికి వచ్చి తెలియజేస్తే వాటిని వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సేవలను సమయానికి అందించేందుకు సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేస్తామని తెలిపారు.



## గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్

మఠంపల్లి మార్చి 16 (ప్రజా జ్యోతి) పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ఉచిత టీకాల కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెన్నాయి పాలెం సర్పంచ్ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం పశువైద్య & పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక



టీకాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు రైతుల ఆర్థికాభివృద్ధికి పశు సంపద, పశువుల ఆరోగ్యం అత్యంత కీలకమని అన్నారు.పశువులకు టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను ముందుగానే నివారించి, పశు సంపదను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాణోతు రాంబాయి నాగు నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాలోతు పున్నా నాయక్, వార్డు సభ్యులు భూక్యా గోవర్ధన్ నాయక్, బాణోతు నాగార్జున, బాణోతు క్రాంతి చిన్నా నాయక్, భూక్యా హతిరం నాయక్, బాణోతు నరసింహ, బానోతు రాగ్య, బాణోతు వెంకటేష్,పశువైద్య అధికారులు,సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు,పాడి రైతులు పాల్గొన్నారు.

## కాలువల్లో విష సర్పాలు...

### చేతుల్లో బాధ్యత– రైతుల కోసం లస్కర్ల పోరాటం

తుంగతుర్తి, మార్చి 16,(ప్రజా జ్యోతి): గత నాలుగు నెలలుగా జీతాలు అందకపోయినా రైతుల పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ కాలువల వద్ద పనిచేస్తున్న



లస్కర్లు రాత్రింబవళ్లు అహర్నిశలు విధులు నిర్వర్తిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే రైతుల నీటి కష్టాలను తీర్చడానికి కాలువల వద్ద కష్టపడి పని చేస్తున్నారు. ఎస్సారెస్పీ కాలువల మీద ఆధారపడి సాగుచేసిన రైతన్న పంటలు పొట్ట మీద ఉన్న ఈ సమయంలో రైతులకు సాగునీరు అత్యంత అవసరంగా మారింది. ఈ నేపథ్యంలో కాలువల్లో ఏర్పడుతున్న చిన్న చిన్న అడ్డంకులను తొలగిస్తూ, నీటి ప్రవాహం నిరంతరంగా కొనసాగేందుకు లస్కర్లు ప్రాణాలకు తెగించి కాలువల్లోకి దిగి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఇటీవల లస్కరులు కాలువలో దిగి ప్రవహిస్తున్న



నీటిలో ఉన్న చెత్తను తొలగించే క్రమంలో విష సర్పాలను సైతం లెక్కచేయకుండా పనులు చేయడం గమనార్హం. కొన్ని సందర్భాల్లో కాలువల్లో ఉన్న తేనెటీగలు దాడి చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రాణాలకు ముప్పు ఉన్నా రైతుల పొలాలకు నీరు చేరేలా కష్టపడుతున్నారు. నాలుగు నెలలుగా జీతాలు అందకపోయినా విధి పట్ల నిబద్ధతతో పని చేస్తున్న లస్కర్ల సేవలను రైతులు ప్రశంసిస్తున్నారు. వారి కష్టాన్ని గుర్తించి వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని, తగిన ప్రోత్సాహం ఇవ్వాలని రైతులు మరియు స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## బషీరాబాద్ గ్రామంలో ఉచితంగా గాలి కుంటూ నివారణ టీకాలు





**కమ్మర్‌పల్లి మార్చ్ 16,ప్రజా జ్యోతి** కమ్మరపల్లి మండల కేంద్రంలోని బషీరాబాద్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశువులకు గాలి కుంటూ నివారణ టీకాల కార్యక్రమాన్ని బషీరాబాద్ గ్రామ సర్పంచ్ బైకన్ జామున మహేష్ ప్రారంభించార్. 32గోజాతి, 150 గేదె జాతి పశు వులకు ఉచితంగా గాలి కుంటూ నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యధికారి డాక్టర్ వసంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి పశు వుకు తప్పకుండ ఆరు నెలలకు ఒక్కసారి టీకా వేయించుకోవాలని సూచించారు. జీవాలు గాలికుంటూ వ్యాధి భారిన పడటంతో నోటిలో పుల్లతో చొంగ కారడం, కాలి డెక్కలలో పగుళ్ళు ఏర్పడి నడవలేకపోవడం, పాల ఉత్తప్తి తగ్గిపోవడము, చుడి పశువులు అబారషన్స్ అవ్వడం వంటి లక్షణాలు ఏర్పడతాయి అన్నారు. రైతులు ముందు జాగ్రత్త కోసం తప్పకుండ గాలికుంటూ నివారణ టీకాలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలువెరీ భూమేశ్వర్ , రైతులు, పశువైద్య సిబ్బంది సత్యం, స్పరన్ గోపాలమిత్ర పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

– జిల్లా అధ్యక్షురాలు దేవగంగు



**మోర్తాడ్ మార్చ్ 16(ప్రజా జ్యోతి)** అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని సంఘం జిల్లా అధ్యక్షురాలు దేవగంగు అన్నారు. సోమవారం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరుతున్న దేవగంగు తో పాటు కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరాల తరబడి పోరాటం చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అందువల్లనే చలో హైదరాబాద్ తో పాటు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు 18 వేల రూపాయలు వేతనం పెంచాలని, 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించి ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. మే 1 నుండి అంగన్వాడి కేంద్రాలకు కూడా అందరు సిబ్బందికి వేసవి సెలవులు ఇవ్వాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను ఐసిడిఎస్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి తో పాటు వివిధ గ్రామాల కార్యకర్తలు ఉన్నారు

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



**ఆర్మూర్,మార్చ్ 16 ప్రజాజ్యోతి** ఆర్మూర్, మండలం గోవింద్ పేట్ గ్రామం లోని మహిళా భవన్ లో మహిళా సంఘ సభ్యులకు 15 రోజులు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చేందుకు ఎలీఫ్ సంస్థ ద్వారా ఎంఎస్ఎంఈ ప్రపంచ బ్యాంక్ నిధులతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుట్టు శిక్షణ ఇస్తున్నారు. అందులో బాగంగా గోవింద్ పేట్ గ్రామ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలి అని సర్పంచ్ అప్పల గణేష్.అన్నారు. మహిళా సంఘ భవనంలో అలీప్ సంస్థ ఆధ్వర్యంలోకుట్టు శిక్షణ శిబిరాన్ని ప్రారంబించారు. మీడియాను ఉద్దేశించి స్థానిక సర్పంచ్ అప్పల గణేష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన పొందాలన్నారు. వివిధ రంగాల్లో రాణిస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అన్నారు. తమ కుటుంబంలో తమ కాళ్ళ పై తాము నిలబడి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. 15 రోజుల కొట్టు శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. బ్యూటిషన్, ఎంబ్రాయిడరీ, మగ్గం వంటి వాటిల్లో ప్రభుత్వం మహిళలకు ప్రోత్సకాన్ని అందిస్తుందన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ద్వారా బ్యాంకు రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ మేనేజర్ భారత్, ఉప సర్పంచ్ దార్ల సుశేన్, వార్డ్ మెంబెర్ పుష్ప, ఐకెపి ఎపిఎం బుమేశ్వర్ గౌడ్, ట్రైనిలు ముత్తేన్న సంతోషి, సీ సీ, సీ ఎ లు మహిళసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## లోలం గ్రామంలో ఉచిత గాలికుంట (ఎఫ్ఎండీ) టీకాల కార్యక్రమం





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్ 16** ఇందల్వాయి మండలంలోని లోలం గ్రామంలో పశు వులకు వచ్చే గాలికుంట వ్యాధి (ఎఫ్ఎండీ) నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మూడు నెలలు దాటిన ఆవులకు ఉ చితంగా టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 300 ఆవులకు టీకాలు అందించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి డాక్టర్ తిరుపతి రాజు మాట్లాడుతూ, గాలికుంట వ్యాధి పశువులకు తీవ్రమైన నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని, అందువల్ల రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, ఉ పసర్పంచ్ రవి సుజాత వి డి సి అధ్యక్షులు గ్రామ ప్రజలుపాల్గొన్నారు. గ్రామంలోని రైతులు, పశు పోషకులు కూడా ఈ టీకాల కార్యక్రమంలో పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు.

## మద్యం త్రాగి వాహనాలు తొలిన వారికీ జరిమానా




**ఆర్మూర్ మార్చ్ 16 ప్రజాజ్యోతి** ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 5 గురువ్యక్తులను కోర్టులో హాజరు పరచగా 5గురికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున 10000/-మొత్తం 50000/- రూపాయల జరిమానా హానరబుల్ జెఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ సరళ రాణి ,జరిమానా విధించినారు.అని సీ ఐ తెలిపారు. గమనిక .... 1.వాహనదారులు మీ వాహనాలను మద్యం సేవించి నడపరాదు. 2. వాహనదారులకు మోటార్ వెహికిల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు పెంచినది జైలుశిక్షలు కూడా పెంచినది. 3. వాహనాల యొక్క ధ్రువపత్రాలు తమ దగ్గర ఉంచుకోవలెను పలు జాగ్రత్త లు పాటించి మీరు సేఫ్ గా వెళ్లి ఇతరులను సేఫ్ గా ఉంచండి అని అన్నారు.

## జీకే తండాలో ఇందిరమ్మ గృహాలకు ముగ్గు కార్యక్రమం నిర్వహించిన మండల అధ్యక్షులు నవీన్ గౌడ్







**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్ 16** ఇందల్వాయి మండలంలోని జీకే తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి సంబంధించి ముగ్గు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, ఎంపీడీవో అనంతరావు పాల్గొని ఇళ్లకు ముగ్గు పోశారు. గ్రామ ప్రజలు, స్థానిక సర్పంచ్ శిరీష మహిపాల్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పేదల కోసం పని చేస్తున్న ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేయడం సరైనది కాదని పేర్కొన్నారు. రైతులకు అందించే రైతు భరోసా పథకాన్ని విడతల వారీగా అందించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపారు. పేదింటి వారి కలలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అలాంటి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం సరైంది కాదని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాండవాసులు నాయకులు పాల్గొన్నారు

## కోటలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులకు శ్రీకారం

– సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ ప్రారంభం

– పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఉపాధి కూలీలు





**కామారెడ్డి రూరల్ మార్చి 16 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం కోటలపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ శ్రీకారం చుట్టారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపడుతున్న ఈ పనులను సర్పంచ్ స్వయంగా పరిశీలిస్తూ కార్మికులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో మట్టి పనులు, చెరువుల అభివృద్ధి, గ్రామ శుభ్రత వంటి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సమయాల్లో పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ కూలీలు ఉత్సాహంగా పనుల్లో పాల్గొంటూ గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, బచ్చగారి గోపాల్ వార్డ్ సభ్యులు కల్లూరి గంగయ్య జోనకంటి లత జోనకంటి బాలయ్య ఆకుల గీత బచ్చాగారి రమేష్ పంచాయతీ సెక్రటరీ, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని సర్పంచ్ తెలిపారు.

## ఇండ్ల సర్వేలో పాల్గొన్న సర్పంచ్ భూక్య శ్రీనివాస్



**కామారెడ్డి రూరల్ మార్చి 16 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండాలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇండ్ల టాక్స్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి వివరాలను సేకరించి పంచాయతీ పన్ను వ్యవస్థను సక్రమంగా అమలు చేయడానికి ఈ సర్వే చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ తెలిపారు. గ్రామాభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సమకూర్చుకోవడం, పంచాయతీ పరిధిలో ఉన్న ఇండ్ల వివరాలను నమోదు చేయడం మరియు టాక్స్ వివరాలను సరిచేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ గ్రామంలోని పలు వీధులను సందర్శించి ఇండ్ల సర్వే పనులను పరిశీలించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి ఇళ్లకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా మరియు పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా అమలు కావడానికి ఈ సర్వే ఎంతో ఉ పయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ నాగరాణి, జిపిఓ బలరాం, వార్డ్ సభ్యులు షర్మాన్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ టాక్స్‌కు సంబంధించిన వివరాలు నమోదు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు కూడా తమ ఇళ్లకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ అధికారులకు సహకరించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇండ్ల వివరాలను సక్రమంగా నమోదు చేయడం ద్వారా పంచాయతీకి వచ్చే ఆదాయం పెరుగుతుందని, దాంతో గ్రామంలో రహదారులు, పారిశుధ్యం, తాగునీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలను మరింత మెరుగ్గా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

– ఎమ్మార్వో కార్యాలయం ముందు బీజేపీ ఆందోళన





**రాజంపేట మార్చి 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ప్రతి కుటుంబంలోని మహిళలకు నెలకు రూ.2500, వికలాంగులకు రూ.6000 అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని బీజేపీ నాయకులు విమర్శించారు. అనంతరం బీజేపీ నాయకులు ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ఐ గారికి వినతిపత్రం అందజేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతులు, మహిళలు, వికలాంగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో శిథిల గృహాల వారిని పునరావాస కేంద్రానికి తరలింపు





**రాజంపేట మార్చి 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షం, ఈదురుగాలుల కారణంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాదం సంభవించే అవకాశాన్ని గుర్తించిన గ్రామపంచాయతీ సిబ్బంది ముందస్తు జాగ్రత్తగా ఒక కుటుంబాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ఆధ్వర్యంలో బాధితులకు గ్రామపంచాయతీ కార్యాలయంలో తాత్కాలికంగా అవసరమైన సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవికాలంలో అకాల వర్షాలు, ఈదురుగాలులు, రాళ్ల వర్షం కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న అర్హులైన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళు లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు. గ్రామంలో ప్రమాదకర స్థితిలో ఉన్న ఇళ్లను గుర్తించి ప్రజల భద్రత కోసం ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు 3వ వార్డు సభ్యుడు బల్ల కిషోర్, ఆశ వర్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18న ప్రత్యేక వైద్య శిబిరం



**రాజంపేట మార్చి 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 18వ తేదీ బుధవారం ప్రత్యేక మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్స్, కంటి, దంత, పీడియాట్రిక్స్ నిపుణులు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. రాజంపేట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విజయ మహాలక్ష్మి మరియు ప్రాథమిక ఆరోగ్య విస్తరణ అధికారి మొహమ్మద్ మంజూర్ విలేకరుల సమావేశంలో కోరారు.

## ప్రజావాణిలో 114 దరఖాస్తులు

అదనపు కలెక్టర్ లోకల్ బాడి మధుమోహన్





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 16. (ప్రజాజ్యోతి)** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని 25వ నంబర్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ మధుమోహన్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన దరఖాస్తుదారుల నుండి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తులను పెండింగ్‌లో ఉ ంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 114 వచ్చాయని, అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సీఈఓ చందర్, ఏవో, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తీరిన 'దప్పిక' కేక

– ప్రజాజ్యోతి కథనానికి స్పందన






**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులపై సోమవారం 'ప్రజాజ్యోతి'లో ప్రచురితమైన 'బస్టాండ్‌లో దప్పిక కేక' వార్తా కథనానికి డిపో ఇన్‌ఛార్జ్ లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం బస్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన తాగునీటితో పాటు, మూత్రశాలలు మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**చలివేంద్రం ఏర్పాటు**

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రయాణికుల సౌకర్యార్థం త్వరలోనే దాతల సహకారంతో బస్టాండ్ ఆవరణలో 'చలివేంద్రం' ఏర్పాటు కానున్నట్లు వెల్లడించారు.

### ప్రాథమిక పాఠశాలను
# సందర్శించిన మండల విద్యాధికారి



**రాయికోడ్ మార్చి 16 (ప్రజా జ్యోతి)** మండలంలోని నాగన్ పల్లి ప్రాథమిక పాఠశాలను ఈరోజు మండల విద్యాధికారి ( ఎంఈఓ ) జి. నర్సింలు గారు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న బోధన విధానాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు.అలాగే ఉపాధ్యాయులకు బోధనలో మరింత నాణ్యత పెంచాలని సూచనలు ఇచ్చారు. పాఠశాల శుభ్రత, విద్యార్థుల హాజరు, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల అమలును పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైమద్ సార్, ఉపాధ్యాయులు రేవంత్ సాగర్ పాల్గొన్నారు.

### పాఠశాల జూనియర్
# కళాశాలలో ప్రజాపాలన పనుల తనిఖీ








**కొడిపల్లి ప్రజా జ్యోతి, మార్చి 16:** తునికిలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జరుగుతున్న ప్రజాపాలన పనులను జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) విజయలక్ష్మి సోమవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. పాఠశాల సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. హరిబాబు, ఏటీపీ బి. జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# 'కలం గళం'.. కదిలిన యంత్రాంగం!

– ఇసుక మాఫియాపై అధికారుల ఉక్కుపాదం








**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** కాళేశ్వరం పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాపై 'ప్రజాజ్యోతి' దినపత్రికలో 'కాసుల వేట.. అధికారుల మౌనబాట' అనే శీర్షికతో వెలువడిన కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు సోమవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది మహమ్మదాబాద్, చిప్పలతుర్తి పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా పర్యటించారు. ఇసుక తరలిస్తున్న మార్గాలను, నిల్వ కేంద్రాలను పరిశీలించారు. పత్రికా కథనంతో కదిలిన యంత్రాంగం, అక్రమార్కుల ఆట కట్టించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

**సీజ్ చేస్తాం.. కఠిన చర్యలు తీసుకుంటాం**

మండలంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తహసిల్దార్ శ్రీనివాస్ హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను జప్తు చేసుకొని అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇకపై అధికారుల నిఘా మరింత కఠినతరంగా ఉంటుందని స్పష్టం చేశారు. అక్రమ రవాణాపై పౌరులు సమాచారం అందించాలని, నిరంతర తనిఖీలు కొనసాగుతాయని తేల్చి చెప్పారు.

### ఉగాది రోజు అమావాస్య ఉందా లేదా..
# పండితులు ఏం చెబుతున్నారంటే?





**కల్హేర్. 16..మార్చి. ప్రజా జ్యోతి.** సంయుక్త తెలుగు రాష్ట్రాలలో మహాగణం గా జరుపుకునే తెలుగు సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మహా వేదా పండితుల యొక్క కొన్ని సూచనలు మరియు ప్రజలలో ఉన్న అపోలో తొలగించడానికి ప్రయత్నానికి ఉన్న తోడు. కొరకు సహాయం తెలుగు కొత్త సంవత్సరం మరో కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. సకల జల జనులకు శుభములు కలుగజేసే నూతన సంవత్సర తెలుగు ఉగాది స్వాగతం సుస్వాగతం నూతన సంవత్సరం విశ్వావశునామ సంవత్సరం . ఈ ఏడాది ఉగాది రోజు.మార్చి 19. కూడా కొద్దిపాటి అమావాస్య ఘడియలు ఉన్నాయి. ఉగాది పండుగను ఎప్పుడు జరుపుకోవాలి. పండితులు ఏమంటున్నారు.. మొదలగు అవసరం ఉన్న విషయాలపై అవగాహన కొరకు తెలుసుకుందాం. హిందువులకు ఎంతో ముఖ్యమైన పండుగల్లో ఉగాది కూడా ఒకటి.ఈ పండుగ అంటే చాలా మందికి ముందుగా గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడి.. పంచాంగ శ్రవణం.తెలుగు ప్రజలు ఆ రోజును ( మార్చి 19) ఎంతో ఆనందంతో కొత్త సంవత్సర ప్రారంభంగా జరుపుకుంటారు.ప్రతి సంవత్సరం చైత్ర శుక్ల పాడ్యమి తిథి రోజున ఉగాది వ ం డ ు గ ను నిర్వహిస్తారు. ఈ సంవత్సరం ( 2026) పరాభవ నామ సంవత్సరం మార్చి 19 ఉదయం మార్చి 19న ఉదయం 6:52 గంటలకు ప్రారంభమవుతుంది. ఆ రోజు అప్పటి వరకు అమావాస్య ఘడియలు ఉన్నాయి. తెలుగు సంప్రదాయంలో ఉగాది కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలకు నాంది పలికే ప్రత్యేకమైన పండుగగా భావిస్తారు. పరాభవనామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి తిథి వివరాలు ఉగాది పండుగ .. చైత్ర శుద్ధ పాడ్యమి తిథి ప్రారంభం : మార్చి 19 ఉదయం 6.53 గంటలకుచైత్ర శుద్ధ పాడ్యమి తిథి ముగింపు: మార్చి 20 ఉదయం 4:52 గంటలకుఉగాది రోజున తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో లేచి స్నానం చేసి కొత్త బట్టలు ధరించి దేవునికి పూజలు చేస్తారు.అనంతరం ఆలయాలకు వెళ్లి దైవ దర్శనం చేసుకుంటారు.

**పండుగ రోజు ఇలా చేస్తే శుభాలే..**

ఉగాది పండుగ ప్రకృతితో కూడా సన్నిహిత సంబంధం కలిగి ఉంటుంది.ఇది వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది.ఈ సమయంలో వాతావరణ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో ఆరు రుచులతో చేసే ఉగాది పచ్చడి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని పెద్దలు చెబుతారు. వాతావరణ మార్పులతో వచ్చే కొన్ని వ్యాధులను దూరం చేయడంలో ఇది సహాయపడుతుందని విశ్వసిస్తారు. ఉగాది రోజున తెల్లవారుజామున లేచి స్నానం చేసి, ఇంటిని శుభ్రం చేసి మామిడి ఆకులతో తోరణాలు కడతారు. ఆ తరువాత కొత్త బట్టలు ధరించి దేవుడికి పూజలు చేస్తారు. చాలా మంది ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.. ప్రపంచ శాంతి కోరుతూ ప్రజల పాడిపంటలతో చల్లగా ఉండాలని పశ్చిమ దేశాలపై జరుగుతున్న యుద్ధ వాతావరణం నీ వెంటనే చల్లారేటట్టు చూడాలని నూతన సంవత్సరానికి వచ్చి చున్నారు ముక్కోటి దేవుళ్ళకు వేడుకుంటున్నారు ప్రజలు అందరు చల్లగా ఉండాలి అందరు బాగుండాలి అందరూ కలిసి ఉండాలి భిన్నత్వంలో ఏకత్వం ప్రతి ఒక్కరికి జీవించే హక్కు ప్రసాదించు ఓ ప్రసాదించు ఓ భగవంతుడా ఓం శ్రీ హరి ఓం హరే రామ హరే కృష్ణ కృష్ణ కృష్ణ రామ రామ రామ.

# జహీరాబాద్ ఈద్గాలో మున్సిపల్ చైర్మన్ పర్యవేక్షణ

– రంజాన్ ఏర్పాట్లపై కీలక ఆదేశాలు





**జహీరాబాద్ మార్చి 16(ప్రజా జ్యోతి న్యూస్)** పవిత్ర రంజాన్ పండుగ ( ఈదుల్ ఫితర్ ) సమీపిస్తున్న తరుణంలో, జహీరాబాద్‌లోని ప్రధాన ఈద్గా వద్ద మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. సోమవారం జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనుస్, స్థానిక కౌన్సిలర్లు, సీనియర్ నాయకులతో కలిసి ఈద్గాను సందర్శించారు. పండుగ రోజున వేలాది మంది ముస్లిం సోదరులు ప్రార్థనల కోసం తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈద్గా ఆవరణలో ఉన్న సౌకర్యాలను చైర్మన్ స్వయంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. నమాజ్ సమయానికి మంచి నీరు, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యాలు నిరంత రాయంగా అందేలా చూడాలని సంబంధిత విభాగాలకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులతో పాటు ఈద్గా కమిటీ సభ్యులు ఉన్నారు. పండుగ ఏర్పాట్లలో కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని చైర్మన్ తెలిపారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ. పట్టణంలోని ముస్లిం సోదరులందరూ ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో పండుగ జరుపు కోవాలన్నదే తమ లక్ష్యమని, మున్సిపాలిటీ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేద్దాం

– మధుసూదన్ రెడ్డి, వీరారెడ్డి కుమారుడు కుమార్తెల వస్త్రదరణలో గుబ్బపు మచ్చేందర్ టీం



**నారాయణఖేడ్ మర్చి 16 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో మధుసూదన్ రెడ్డి,వీరారెడ్డి కుమారుడు కుమార్తెల నూతన వస్త్రదరణ కార్యక్రమానికి జి ఆర్ ఎస్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్ ఆదేశాల మేరకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన జి యం ఆర్ టీం సభ్యులు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల అభివృద్ధికి ప్రభుత్వం, ప్రతిపక్షం ఐక్యమత్యంతో కృషి చేద్దాం అని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ టీం సభ్యులు తెలిపారు. కంగ్టి మండలం బి ఆర్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం, నాగల్ గిద్ద మండలం మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నమ్లిమేట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,బోరంచ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సిందోల్ సంగారెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ 4త్ వార్డు బి ఆర్ ఎల్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్, మాజీ వార్డు మెంబర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**సిద్ధిపేట రూరల్ , మార్చి 16 , (ప్రజాజ్యోతి) :** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాంకాల శ్రీనివాస్ అన్నారు. వాసవి క్లబ్ ఇందిరమ్మ కాలనీ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం కోసం త్యాగం చేయగల గొప్ప వ్యక్తిత్వం పొట్టి శ్రీరాములుదని , ఆయన ఆశయాలు యువతకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. వాసవి క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కొత్తూరి బాలరాజు, కార్యదర్శి కూర శివకుమార్, సభ్యులు తోట నర్సిములు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# హాస్టళ్లను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

– జిల్లా కలెక్టర్ హైమవతి



**సిద్ధిపేట , మార్చి 16 , (ప్రజాజ్యోతి) :** గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టళ్లలో మెనూ అమలు, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కే. హైమవతి అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ప్రతిరోజు హాస్టళ్లను పర్యవేక్షించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు.ఇటీవల జిల్లా కేంద్రంలోని పోస్ట్ మెట్రిక్ బీసీ బాలికల హాస్టల్, ఎస్సీ వెల్ఫేర్ బాలికల హాస్టళ్లను తనిఖీ చేసినప్పుడు వంటగదులు, స్టోర్‌రూమ్‌లు అపరిశుభ్రంగా ఉన్నట్లు గమనించామని తెలిపారు. ఈ సందర్భంగా పోస్ట్ మెట్రిక్ బీసీ బాలికల హాస్టల్ సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయాలని,కాపలదారు , వంట మనిషిని విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

### టైగర్ నర్సమ్మ మృతి
# పట్ల హరీష్ రావు సంతాపం



**సిద్ధిపేట , మార్చి 16 , (ప్రజాజ్యోతి) :** సిద్దిపేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు, ఉద్యమకారిణి టైగర్ నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సంతాపం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమం మొదటి నుంచే కేసీఆర్ వెన్నంటే నిలిచిన ఉద్యమకారిణిగా నర్సమ్మ సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. మహిళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి సుమారు 25 ఏళ్లుగా నిబద్ధతతో సేవలందించిన ఆమె మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మహిళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆమె ధైర్యసాహసాలను గుర్తించి కేసీఆర్ స్వయంగా టైగర్ నర్సమ్మగా పేరు పెట్టారని తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి సుమారు 25 ఏళ్లుగా నిబద్ధతతో సేవలందించిన ఆమె మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## డ్రగ్స్ రహిత సమాజ్యాన్ని నిర్మిద్దాం







- తాండూర్లో డ్రగ్స్ మహమ్మారిని తరిమేస్తాం
- భారీగా తరలివచ్చిన యువత రాజకీయ నాయకులు
- తాండూరులో 2కె రన్ విజయవంతం
- డ్రగ్స్ నిర్మూలిద్దాం యువతకు భవిష్యత్తునిద్దాం
- మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి

**తాండూరు మార్చ్ 16 ప్రజా జ్యోతి :** తాండూరులో డ్రగ్స్ మహమ్మారిని అంతం చేద్దామని తాండూర్ పురపాలక సంఘం చైర్పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా తాండూర్ మున్సిపల్ పరిధిలో 2కే రన్ కార్యక్రమంలో డ్రగ్స్ నిర్మూలన (యాంటీ డ్రగ్స్) అనే నినాదంతో తాండూర్ పట్టణం శివాజీ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తాండూరు లోనే డ్రగ్స్ అనే మహమ్మారి లేకుండా అంతం మొందించెందుకు యువత ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ మహమ్మారి చాప కింద నీరులా చేరి యువత భవిష్యత్తుతో పాటు ఆ కుటుంబాలను చిన్నభిన్నం చేస్తుందని హెచ్చరించారు. కుటుంబంలో ఉన్న ఆనందాన్ని కోల్పోవడమే కాకుండా సమాజ భద్రతను దెబ్బతీస్తుందనే ముందు చూపుతో "డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కంకణం కట్టుకుంటే, డ్రగ్స్ రహిత తాండూర్గా మార్చడమే లక్ష్యంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనేక సందర్భాల్లో యువతకు పిలుపునిస్తున్నారని చెప్పారు.

ఎక్కడైనా రహస్య ప్రదేశంలో కానీ బహిరంగంగా కానీ అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని. కోరారు. యువతకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడిపి వారి సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. నిన్న హైదరాబాద్ సమీపంలో ని మొయినాబాద్ లో జరిగిన సంఘటన చాల భాదకరమని,మన తాండూర్ ప్రజలందరూ తల దించుకొనే విధంగా ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. మన తాండూర్ ప్రజలందూ ఎవరి వెంబడి ఉన్నారు, ఎవరితో ఉండాలి అనేది నిర్ణయించుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మున్సిపల్ సిబ్బంది,పలు వార్డులకు చెందిన కౌన్సిలర్స్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,ప్రముఖులు, యువత పాల్గొన్నారు.

## 17 ఏళ్లుగా కొనసాగుతున్న గులాబీ ప్రయాణం



- చిర్ర రవీందర్ యాదవ్ - శేరిలింగంపల్లిలో వడి వడిగా అడుగులు
- నియోజకవర్గంలో విస్తృత కార్యక్రమాలతో జోష్
- వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేలా చిర్రా రవీందర్ యాదవ్ కార్యక్రమాలు
- శేరిలింగంపల్లి నుంచి యువనేత చిర్రా పోటీ
- నియోకవర్గంలో విస్తృతంగా కొనసాగుతున్న చర్చ
- మనస్సులోని మాటను బయటపెట్టకుండా అడుగులు
- సామాజిక కార్యక్రమాలతో చెరగని ముద్ర



**శేరిలింగంపల్లి,మార్చ్ 16 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లిలో ఇప్పుడు రాజకీయం రసవత్తరంగా మారుతోంది. యువ నేత చిర్రా రవీందర్ యాదవ్ తనదైన శైలిలో దూసుకు వస్తున్నారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో సై అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి వెన్నుపోటు పొడిచిన వారిని విడిచిపెట్టే ప్రసక్తేలేదని చెబుతున్నారు. విస్తృత కార్యక్రమాలతో నిత్యం జనంతో మమేకం అవుతున్నారు. పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెళ్తున్నారు. తన అనుచరులతో ప్రతి కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. జనంతో మమేకం అవుతూ వస్తున్న చిర్రా రవీందర్ యాదవ్.. ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు.

**కష్టపడిన వారికి టికెట్లు దక్కుతాయి :** వచ్చే ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని యువనేత చిర్రా రవీందర్ యాదవ్ గట్టిగా నొక్కి చెబుతున్నారు. శేరిలింగంపల్లి టికెట్ నాదేనని నమ్ముతున్నారు. అంతేకాదు పార్టీని 17 ఏళ్లుగా బుజాలపై మోస్తూ వస్తున్నామన్నారు. ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ గెలుపు కోసం పని చేశామన్నారు.ఎమ్మెల్యే గాంధీతో తమకు వైరం ఉన్నా కూడా పార్టీని గెలిపించాలని అరికెపూడి గాంధీ కన్నా తామే ఎక్కువగా కష్టపడ్డామని ధైర్యంగా లెక్కలతో సహా వివరిస్తున్నారు. అంతేకాదు.. ఆయన ఇంట్లో ఉంటే.. మేము జనంలో ఇంటింటికి తిరిగి ఓట్లు వేయించామని చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉందని, ఎందరు పోయినా పార్టీకి వచ్చే నష్టం లేదన్నారు. పార్టీ బలోపేతం కోసం ఇతర పార్టీల నుంచి గులాబీ గూటికి వస్తారని, అలా అని మొదటి నుంచి ఉంటూ వస్తున్న ఉద్యమకారులకు, పార్టీ శ్రేణులకు నష్టం జరగదన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి టికెట్లు దక్కుతాయని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

**17 ఏళ్ల కష్టానికి దక్కనున్న ఫలితం..:** భారాస నాటి టీఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకున్నపట్టి నుంచి విద్యార్థి నేతగా చిర్రా రవీందర్ యాదవ్ పార్టీలోకి వచ్చారు. అప్పటి నుంచి గులాబీ జెండాను పట్టుకొని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారాస గెలవడం అంటే అంత సులువు కాదు. కానీ ఇక్కడ పార్టీని బలోపేతం చేస్తూ తన దైన శైలిలో ముందుకు సాగారు.ఇప్పుడు నియోజకవర్గంలో పెద్ద దిక్కుగా చిర్రా రవీందర్ యాదవ్ మారుతున్నారు. పార్టీ అధిష్టానంతో పాటు కేటీఆర్, హరీష్ రావులకు అత్యంత సన్నిహితులుగా ఉండే చిర్రా రవీందర్ యాదవ్.. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కుతుందని అనుచర వర్గం గట్టి ధీమాతో ఉంది.తమ నాయకుడి 17 ఏళ్ల పోరాటం ఫలించనుందని హర్షం వ్యక్తం చేస్తూ వస్తున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఘనమైన ఇఫ్తార్ విందులో పాల్గొన్న రఫీక్

– ఎల్ బీ స్టేడియంలో వేలది ముస్లిం సోదరులతో అంగరంగ వైభవంగా ఇఫ్తార్ విందు



**ఉప్పల్ మార్చి 16 ప్రజా జ్యోతి :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు ఘనంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం హైదరాబాద్ లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియం లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహత్తర కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది ముస్లిం సోదరులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ చేసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ కార్యక్రమానికి హాజరై ముఖ్యమంత్రి ని కలుసుకుని అభినందనలు తెలిపారు. మైనార్టీల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవం, ప్రేమను ఈ ఇఫ్తార్ విందు ప్రతిబింబిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మమ్మద్ జకీర్యా షేక్ షబ్బీర్ మహమ్మద్ నయీమ్ మహమ్మద్ రహీం మొహమ్మద్ సాదిక్ మహమ్మద్ రహీం మహమ్మద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష

– సిఖ్ విలేజ్ దర్గాలో పార్టీ నాయకులు, మజీద్ పెద్దలతో కలిసి పంపిణీ







**బోయిన్‌పల్లి, మార్చి 16. (ప్రజాజ్యోతి):** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందిస్తున్న రంజాన్ తోఫాను సోమవారం సిఖ్ విలేజ్ దర్గాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మజీద్ పెద్దలతో కలిసి ఆయన లబ్ధిదారులకు రంజాన్ కానుకలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు గౌరవంగా, ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన రంజాన్ తోఫాను అందజేస్తుందని తెలిపారు.ప్రతి కుటుంబం సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అందరికీ ముందస్తు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్తరయ్య, శ్రీనివాస్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాంబవంత్ యువజన సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 15 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ పాత గ్రామంలోని తోట్ల బస్తీలో దాదాపు రూ.30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్న జాంబవంత్ యువజన సంఘం భవన నిర్మాణానికి తన హయాంలో నిధులు మంజూరు కావడంతో తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాలు సమావేశాలు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.సమాజ అభివృద్ధిలో యువత ముందుండాలని సంఘం కార్యకలాపాల ద్వారా సమాజంలో ఐక్యతను పెంపొందించాలని సూచించారు.అలాగే భవన నిర్మాణ పనులు నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, స్థానికులు నాగరాజ్, బీజేపీ నాయకులు ఆకుల అరుణ్, డివిజన్ బీజేవైఎం మాజీ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, జాంబవంత్ యువజన సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపునకు చర్యలు షురూ

పట్టువదలని విక్రమార్కుడు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 15 (ప్రజాజ్యోతి) :** ఎల్.బి.నగర్. నియోజకవర్గ పరిధిలో హయత్ నగర్ డివిజన్ కుమ్మరి కుంట చెరువులో గుఱ్ఱపుడెక్క ఆకుతో నిండిపోయి విపరీతమైన దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని పలువురు ప్రజలు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో ఆయన వెంటనే స్పందించి గత రెండు రోజుల క్రితం శుక్రవారం హయత్ నగర్ కుమ్మరికుంట నిండిపోయిన గుఱ్ఱపుడెక్క ఆకులను పరిశీలించిన నేపథ్యంలో సుధీర్ రెడ్డి అక్కడి చుట్టుపక్కల కాలనీవాసులకు ఒక భరోసా ఇవ్వడం జరిగింది.ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇట్టి గుఱ్ఱపుడెక్క ఆకును రెండు మూడు రోజుల్లో తొలగించే పక్రియ చేపట్టడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.అట్టి హామీల్లో భాగంగా అధికారులు వెంటనే అప్రమత్తమై సోమవారం హయత్ నగర్ కుమ్మరికుంట చెరువు నందు పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకు తొలగింపు పక్రియ ప్రారంభం చేయడం జరిగింది.ఇట్టి తొలగింపు కార్యక్రమంలో స్థానిక జీ.హెచ్.ఏం.సీ.ఎంటమాలజిస్ట్ సిబ్బంది దగ్గరుండి వారి పర్యవేక్షణలో గుఱ్ఱపుడెక్క ఆకు తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది.దానికి చుట్టుపక్కల కాలనీవాసులు సుధీర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి గుఱ్ఱపుడెక్క పనులు పూర్తి అయిన అనంతరం కాలనీల యందు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే సుధీర్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ వెళ్లిన నేపథ్యంలో తాను ఈ ప్రదేశంలో పర్యటించలేకపోతున్నాను అన్నారు.అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సుధీర్ రెడ్డికి మా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కాలనీవాసులు అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తాము చేయకుండ పక్కవారిని పనులు చేయకుండా తమ ఉనికిని కాపాడుకునే చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.అట్టి వాస్తవాలు ప్రజలు గమనిస్తున్నారు అని త్వరలోనే వారికి గట్టి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,గోరిగే ప్రదీప్, జిహెచ్ఎంసి అధికారులు నీలిమ, దీపక్, విజయలక్ష్మి, బలరాం, బిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ క్రింద క్రీడా మైదానాలు

చిన్నారులతో ముచ్చటిస్తున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో మరో మణిహారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆలేఖ్య టవర్స్ నుంచి ఎల్.బి.నగర్ ఫ్లై ఓవర్ల క్రింద నూతనంగా నిర్మించిన క్రీడా మైదానాలను పరిశీలించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో, ఫ్లైఓవర్ల క్రింద ఉన్న స్థలం వృథా కాకుండా చిన్నారులు, యువత మరియు సీనియర్ సిటిజన్ల కోసం ఆట మైదానాలు, వాకింగ్ ట్రాక్‌లు, సేదతీరడానికి బల్లలు ఏర్పాటు చేయాలని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఒక కొత్త ఆలోచనను ప్రతిపాదించారు. ఈ విషయాన్ని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గారి దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి ఫ్లైఓవర్ల క్రింద క్రీడా మైదానాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. దాని భాగంగా ఎల్.బి.నగర్ కామినేని హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ క్రింద నాసా గుర్తించిన కొన్ని వేల మొక్కలతో ఒక అద్భుతమైన ఆక్సిజన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం అక్కడ ఎంతో మంది ప్రజలు కాలుష్యం లేని స్వచ్ఛమైన వాతావరణంలో వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటు న్నారు. అలాగే సాగర్ రింగ్ రోడ్ వద్ద ఆలేఖ్య టవర్స్ నుండి ఎల్.బి.నగర్ వైపు వెళ్లే రహదారిపై కొత్త ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టబడింది. ఆ పనుల్లో భాగంగా 02.02.2022 న సుధీర్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో ఎస్.ఆర్.డి.పీ మరియు జీ.హెచ్.ఎం.సీ అధికారులతో సమావేశం నిర్వహించి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ఫ్లైఓవర్ క్రింద క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనికి సంబంధించి అధికారులు ప్రతిపాదనలు కూడా పంపారు. దాని తరువాత 09.03.2024న తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ స్కై ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. అనంతరం 20.05.2025 న ఎల్.బి.నగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ గారిని కలిసి, గతంలో ఫ్లైఓవర్ల క్రింద క్రీడా మైదానాలకు నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేసి, వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. కమిషనర్ వెంటనే స్పందించి పనులు ప్రారంభి స్తామని హామీ ఇచ్చారు. దాని ప్రకారం పనులు ప్రారంభమై ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో ప్రస్తుతం ఆ ఫ్లైఓవర్ క్రింద క్రికెట్ మైదానం, వాలీబాల్ మరియు షటిల్ కోర్టులు పూర్తి స్థాయిలో నిర్మించబడ్డాయి. ఇప్పుడు అక్కడ చిన్నారులు ఉత్సాహంగా ఆటలు ఆడుతూ సమయాన్ని సార్థకం చేసుకుంటున్నారు. అలాగే ఈ క్రీడా మైదానాల్లో చిన్నారులకు ఉచిత ప్రవేశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆ ప్రదేశంలో ఒక అద్భుతమైన స్తూపం నిర్మించాలని కూడా సూచించారు.

## ఓల్డ్ బోయిన్ పల్లి ఫ్రెండ్స్ కాలనీలో బోర్‌వెల్ మరమ్మతులు

- కాలనీకి నీటి సరఫరా పునరుద్ధరణ
- కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ సొంత నిధులతో బోర్‌వెల్ మరమ్మతులు చేయించిన ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, మార్చి 16. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి ఫ్రెండ్స్ కాలనీలో కొంతకాలంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో గతంలో వేసిన బోర్‌వెల్ పనిచేయక పోవడం వల్ల కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కాలనీ అధ్యక్షుడు రాములు, కాలనీ వాసులు ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ ప్రజల సమస్యను గుర్తించిన ముద్దం నరసింహ యాదవ్ వెంటనే స్పందించి, తన సొంత నిధులతో బోర్‌వెల్‌కు మరమ్మతులు చేయించి తిరిగి పనిచేసేలా చేశారు. దీంతో ఫ్రెండ్స్ కాలనీ లోని అన్ని వీధులకు నీటి సరఫరా పునరుద్ధరించబడింది.ఈ సందర్భంగా కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముద్దం నరసింహ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ కాలనీ అధ్యక్షులు రాములన్న, చంద్రం గౌడ్, కృష్ణ, యాదగిరి, శ్రవణ్ కుమార్, రాజ్ కుమారి, సరస్వతి, నాగమణి, బంగారాన్ని, జయమ్మ, సుశీల, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రాధాన్యత







- సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలనతో అభివృద్ధి
- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ మార్చ్ 16 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీలో యువతకు అన్ని రకాల పదవుల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. చిలుకా నగర్ చెందిన యువ నాయకుడు బొమ్మగోని చైతన్య గౌడ్, తన అనుచరులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు నాడు ఎంపీగా మన ప్రాంతం గురించి తెలిసిన వ్యక్తిగా వందలాది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధి పనులను చేయిస్తున్నట్లుగా గుర్తు చేశారుకాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందన్నారు. ఎంతో నిస్వార్థంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని పలువురి పేర్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బొమ్మ గోని చైతన్య గౌడ్ వారి మద్దతుదారులు జె శరత్ బాబు జావిద్ పటేల్ హజార్ భాష కాశీం హరీష్ హేమంత్ సాజిద్ సందేశ్ జగదీష్ మోయిన్ పటేల్ చాంద్ మొబిన్ పఠాన్ అజయ్ రవి ప్రభు ఫిరోజ్ పాషా జె వెంకటేష్ ఇతరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరటం జరిగినది. ఈ కార్యక్రమానికి చిలకనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్,బజారు జగన్నాథ గౌడ్ కొంపల్లి బాలరాజు ముదిరాజ్ ఆకిటి ఆగం రెడ్డి లింగంపల్లి రామకృష్ణ ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేశ్వరి మంచాల రఘు ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పస్తం శ్రీరాములు మైనారిటీ అధ్యక్షులు మొయినుద్దీన్ నారోజు రాధాకృష్ణ అమర్ ఎల్ల అంజయ్య పస్తం శ్రవణ్ జహంగీర్ శోభా రెడ్డి జ్యోతి రంగమ్మ సత్యం సోను గౌడ్ దుర్గాప్రసాద్ రెబల్ భాస్కర్ బీఎం కిరణ్ సిజ్జు థామస్ అనూప్ సోనా కిరణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా 'కోటా పబ్లిక్ స్కూల్' పేరిట అడ్మిషన్లు.. కలెక్టర్‌కు ఫిర్యాదు

కరీంనగర్ బ్యూరో,మార్చి 16 (ప్రజాజ్యోతి): కరీంనగర్ నగరంలోని రేకుర్తి ప్రాంతంలో అనుమతి లేకుండా 'కోటా పబ్లిక్ స్కూల్' పేరుతో అడ్మిషన్లు తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. జనసేన పార్టీ జిల్లా నాయకుడు



కాస రాజు సోమవారం కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, రేకుర్తిలో 'కోటా పబ్లిక్ స్కూల్' పేరుతో భారీ హోర్డింగులు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తూ అడ్మిషన్లు తీసుకుంటు న్నారని తెలిపారు. అయితే జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ఆర్ నెం.403/ఏ3/2026 లేఖ ద్వారా కరీంనగర్‌లో 'కోటా పబ్లిక్ స్కూల్' పేరుతో ఎలాంటి విద్యాసంస్థ విద్యాశాఖ రికార్డుల్లో లేదని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.అనుమతులు లేకపోయినా విద్యార్థులను చేర్చుకుంటూ తల్లిదండ్రుల నుంచి రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఆ విద్యాసంస్థకు ఫైర్ సేఫ్టీ అనుమతులు, పార్కింగ్ వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా లేవని తెలిపారు.అదే భవనంలో 'కోటా పబ్లిక్ స్కూల్'తో పాటు 'కోటా ఇనిస్టిట్యూట్' పేరుతో కళాశాల కూడా నిర్వహిస్తున్నారని పేర్కొంటూ, ఈ అంశంపై విద్యాశాఖ అధికారులు పరిశీలన జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాస రాజు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### ఆర్డీవో గంగయ్య

పెద్దపల్లి, మార్చి 16( ప్రజాజ్యోతి ) ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్యతో పాటు పాలనాధికారి బి.ప్రకాశ్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్‌కు చెందిన గెల్లు కేతమ్మ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేయగా, దీనిపై చర్యలు తీసుకో వాలని పీడీ డీఆర్డీవోకు ఆర్డీవో సూచించారు. అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం కుట్టే టెండర్ ఇవ్వాలని కోరగా, ఈ అంశాన్ని పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించారు.అలాగే ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పన్నులు చెల్లించకుండా నిర్వహిస్తున్న బృంద ఫంక్షన్ హాల్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆర్డీవో సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఈగా రవీందర్ బాధ్యతలు స్వీకరణ




కరీంనగర్ టౌన్,మార్చి 16( ప్రజాజ్యోతి ): కరీంనగర్ టీజీఎన్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఈ)గా ఆర్. రవీందర్ నియమితు లయ్యారు. ఈ మేరకు టీజీఎన్‌పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటి వరకు కామారెడ్డి జిల్లాలో ఎస్ఈగా పనిచేస్తున్న ఆర్. రవీందర్‌ను కరీంనగర్‌కు బదిలీ చేశారు. ఆయన సోమవారం కరీంనగర్ ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించారు.కరీంనగర్ ఎస్ఈగా పనిచేసిన మేక రమేష్ బాబు జనవరి 31న ఉద్యోగ విరమణ పొందిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించారు.

## అంతర్గాం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు బీరువాను అందించిన 1988- 89 పదో తరగతి పూర్వ విద్యార్థులు

రామగుండం ప్రజాజ్యోతి మార్చి 16: రామగుండం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 1988_89 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వారి



జ్ఞాపకంగా వారు చదువుకున్న పాఠశాలకు బీరువాను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో మా తోటి సోద ర , సోద రిల కు, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, గ్రామంలో, మండలంలో ఉన్నటువంటి నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చిన కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఎవరికి ఏ ఆపద వచ్చిన మాకు తెలపాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు ఏకాంబరం, ఓదెల వేణుగోపి, ధరణి శ్రీనివాస్, పెంద్రు శ్రీనివాస్ రెడ్డి, గరిమెళ్ళ సురేష్, బోడకుంట శ్రీనివాస్, ఇండిబెల్లి రవీందర్, కారు శ్రీనివాస్, జమ్ముల నాగలక్ష్మి, మేకల అరుణ, ఇండిబెల్లి రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

**లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై సమీక్ష**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి - 16 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన—ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన—ప్రగతి ప్రణాళిక పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారు లతో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన—ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మహిళా





సంఘాల భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

కరీంనగర్ టౌన్, మార్చి 16 (ప్రజాజ్యోతి) భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి



శ్రీరాములుని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ స్మరించారు. సోమవారం కరీంనగర్ నగరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని టవర్ సర్కిల్ సమీపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకు న్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ బోధించిన అహింస, సత్యం, హరిజనో ద్ధరణ వంటి ఆశయాల సాధన కోసం పొట్టి శ్రీరాములు జీవితాంతం కృషి చేశారని తెలిపారు. మద్రాస్ రాష్ట్రం నుంచి తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన మహనీ యుడని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. జయంతి సందర్భంగా పలువురికి మేయర్ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హోమోసెక్స్ పేరుతో పిలిచి వ్యక్తిపై దాడి

### నగదు, సెల్‌ఫోన్ దోచుకున్న ముగ్గురు అరెస్ట్

కరీంనగర్ క్రైం,మార్చి 16,ప్రజాజ్యోతి: హోమోసెక్స్ చేయమని పిలిచి వ్యక్తిపై దాడి చేసి నగదు,మొబైల్ ఫోన్ లాక్కున్న ముగ్గురు నిందితులను కరీంనగర్ రూరల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు.కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గురుడు పేట గ్రామానికి చెందిన రమిల్లా కృష్ణమూర్తి (38) తన మొబైల్ ఫోన్‌లో "గ్రైండర్" యాప్ ద్వారా కొంతమందితో పరిచయం ఏర్పరుచుకున్నాడు.ఈ క్రమంలో జుమైర్ అనే వ్యక్తి ఫోన్ చేసి హోమోసెక్స్ చేయాలని,మసాజ్ చేయాలని చెప్పి డబ్బులు ఇస్తానని చెప్పడంతో బాధితుడు ఈనెల 13న కరీంనగర్‌కు వచ్చాడు.తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద కలిసిన వ్యక్తి అతన్ని బొమ్మకల్ బైపాస్ సమీపంలోని నటరాజ్ ఫంక్షన్ హాల్ వెనుక ఉన్న నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లాడు.అక్కడ మరో ఇద్దరు వ్యక్తులు వచ్చి బాధితుడిపై దాడి చేసి అతని వద్ద ఉన్న రూ.1,500 నగదు,మొబైల్ ఫోన్ లాక్కొని పరారయ్యారు.బాధితుడు మరుసటి రోజు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక



బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.సోమవారం ఉదయం తీగల గుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద అనుమానా స్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితుల్లో ఒక మైనర్ బాలుడు ఉండగా, సయ్యద్ అబ్బాస్ అలియాస్ అర్బాస్,మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి బాధితుడి మొబైల్ ఫోన్, రూ.1,500 నగదు, మూడు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.అనం తరం నిందితులను కోర్టులో హాజరుప రచగా రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు,ఈ కేసును త్వరితగతిన ఛేదించిన సీఐ నిరంజన్ రెడ్డి,పోలీసు బృందాన్ని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఏసీపీ విజయ్ కుమార్ అభినందించి నగదు బహుమతులు ప్రకటించారు.

## గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

### గాలికుంటు నివారణ టీకాల ప్రచార రథం ప్రారంభం

రాజన్నసిరిసిల్ల ప్రతినిధి , మార్చి - 16 (ప్రజాజ్యోతి) పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం ఆద్వర్యంలో సిద్ధం చేసిన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పశువుల పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే






ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందా రులు ముందస్తుగా టీకాలు వేయించి.. రోగాల బారి నుంచి జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, నాలుగు నెలల వయసు దాటిన ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బంది 26 టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రచార రథంతో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల మందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్

### తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు

గంభీరావుపేట మార్చి 16 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ




ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సోమవారం రోజున గంభీరావుపేట తహసీలార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంలో వైఫల్యం చెంద్ది ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ కార్యదర్శిలు దుర్గేష్ యాదవ్ రాజు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ ఆంజనేయులు దేవయ్య కృష్ణ కాంత్ యాదవ్ శ్రీనివాస్ అంజన్ రావు దేవేందర్ యాదవ్ దేవరాజు రవీందర్ నాయక్ నర్సింలు ఎల్లం రాజు తిరుపతి ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ శివ చంద్రం యాదవ్ తిరుపతి నవీన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (ప్రజాజ్యోతి ) కలెక్టర్ వినతి పత్రాలను స్వీకరించారు. బాధితులు చెప్పిన స్వయంగా వెళ్లి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే మహేశ్వర్ హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు వివిధ శాఖల





సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం నుంచి ప్రజావాణికి వచ్చి విన్నవించే బాధితులకు అధికారులు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారా నికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరి యంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా సమస్యలను ఆలకించారు.. వెంటనే పరిష్కారం అయ్యే దరఖాస్తులపై సత్వరమే పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. సమయం తీసుకునే దరఖాస్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. దరఖాస్తు లను ఓపిగ్గా పరిశీలిస్తూ సమస్యలు ఆలకిస్తూ బాధితుల్లో జిల్లా కలెక్టర్ భరోసా నింపారు. వృద్ధులు దివ్యాంగుల వద్దకే కలెక్టర్ పరిష్కారానికి చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమా నికి వివిధ సమస్యలపై 290 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని సరికొత్తగా నిర్వహిస్తున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై అధికారు లకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కరీంనగర్ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇండో అమెరికన్ ఒప్పందానికి వ్యతిరేకంగా ఢిల్లీ పార్లమెంటు

## వీధుల్లో కదం తొక్కిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు

– ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** భారతదేశంలోని రైతుల కడుపు కొట్టే విధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న చీకటి ఒప్పందాలకు వ్యతిరేకంగా ఈరోజు అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన పార్లమెంటు ముట్టడి కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో కూడా భారతదేశంలో రైతులకు వ్యతిరేకంగా పార్లమెంటులో మూడు చట్టాలు తీసుకువస్తే వాటిని వెనక్కు తీసుకునే వరకు యువజన కాంగ్రెస్ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిందని అదేవిధంగా ప్రస్తుతం అమెరికాపై భారత్ ప్రభుత్వం దిగుమతి సుంకాలను ఎత్తివేసి భారత దేశంలో రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేకుండా చేసిందని ఈ ఒప్పందం రద్దయ్య వరకు ఎటువంటి పోరాటాల కైనా, త్యాగాలకైనా సిద్ధంగా ఉంటామని, రాబోవు రోజుల్లో ప్రభుత్వం తీవ్రమైన ఆందోళనలు ఎదుర్కోవలసి వస్తుందని సాయికుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమం లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాల గంగాధర్, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ బెల్లంకొండ శరత్, సత్తుపల్లి, పాలేరు, వైరా అసెంబ్లీ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్, గరిడేపల్లి కిషోర్, బానోత్ కిరణ్ కుమార్, ఐవైసీ డిస్ట్రిక్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ, మధిర, పాలేరు, ఖమ్మం అసెంబ్లీ ఉప-అధ్యక్షులు జంగం రాజేష్, అంబటి ఈశ్వర్, చల్లగొండ్ల సాయితేజ, ఖమ్మం మాజీ అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్, కొనిజర్ల మండల అధ్యక్షులు రెడ్డిబోయినా ముత్తారావు మరియు యడ్లపల్లి తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### కేజీబీవీ, సమగ్ర శిక్ష

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

– టిఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం శాఖ



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో మరియు యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని టి ఎస్ యూ టి ఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుల భాగంగా సోమవారం ఎరుపాలెం మండలం ఎమ్మార్వో ఉషా శారద కి టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంచర్ల శ్రీనివాసరావు నంద్రు వెంకటేశ్వరరావు (ఎన్ వి) ఉపాధ్యక్షులు నీలం సైదారావు ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటాలలో భాగంగా కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, 29 రోజుల సమ్మె కాలానికి వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని, మినిమం టైం స్కేలు వర్తింపజేయాలని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేస్తూ, నైట్ డ్యూటీలను మినహాయింపు చేసి కేర్ టేకర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ విమానం ఇవ్వడం జరిగింది టీఎస్ యుటిఎఫ్ నాయకత్వంలో జరగబోయే జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయి పోరాటాలను నిర్వహిస్తుందని సిబ్బంది మరియు ఉద్యోగులు అందరూ తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల ఎంఆర్సి సిబ్బంది త్రివేణి జ్యోతి సుభాషిని బజారు నాయకులు రామకృష్ణ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్వో ఉషా శారద మాట్లాడుతూ వెంటనే ఈ మెమోరాన్ని గవర్నమెంట్‌కి పంపిస్తారని తెలియజేశారు.

### పవిత్ర రంజాన్ మాసం

## సందర్భంగా ఈద్ ఖతోపా పంపిణీ



**చింతకాని మర్చి 16:ప్రజా జ్యోతి** రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కానుకగా ముస్లిం సోదర సోదరీ మణులకు అందిస్తున్న ఈద్ ముబారక్ ఈద్ ఖతోపాలను మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణుల సంక్షేమం కోసం పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ఖతోపా అందించడం ద్వారా ప్రభుత్వం వారి పట్ల ఉన్న గౌరవాన్ని మరియు ప్రేమను తెలియజేస్తోందని అన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం పలు పథకాలు అమలు చేస్తూ వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వం, సహనం వంటి మంచి విలువలను సమాజానికి అందిస్తుందని, అందరూ సోదరభావంతో కలసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు ఏకవీర , జగదీష్ , ఆత్మ జిల్లా కమిటీ మెంబర్ కొప్పుల గోవిందరావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగర్జున, కాసిం, చింతకాని గ్రామపంచాయతీ సర్పంచ్ కిలారు మనోహర్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, పాషా, షేక్ సైదులు పాల్గున్నరు.

### ప్రజా ప్రతినిధులు అనునిత్యం

## ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కరించాలి

– తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దీప్తి



**మధిర ప్రజాజ్యోతి** జనం మన్ననలు పొందగలిగిన వారే నిజమైన నాయకులు అని,ప్రజా ప్రతినిధులు అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చీపురుపల్లి దీప్తి అన్నారు. సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు బంజారా కాలనీ శాఖ డిపాజిట్ల సేకరణలో భాగంగా ఇల్లందులపాడు వెళ్లిన బ్యాంక్ మేనేజర్ దీప్తి ఇటీవల మధిర మున్సిపాలిటీకి చైర్మన్గా నియమితులైన సామినేని సుజాత రామనాధాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుజాతని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. లాగే సామినేని సుజాత గెలుపులో కీలక భూమిక పోషించిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరావు అని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ దీప్తి మాట్లాడుతూ,మధిర మున్సిపాలిటీకి మెరుగైన సేవలు అందించాలని చైర్మన్ సామినేని సుజాత రామనాథం ని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

### భవిత కేంద్రం, విద్యా సంస్థల

# నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక పరికరాలు, వసతుల ఏర్పాట్లు
- విద్యార్థులలో ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా పకడ్బందీగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు
- 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం తరగతులు
- కొణిజర్ల మండలంలోని భవిత కేంద్రం, చిన్న మునగాలలోని

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్








**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు (దివ్యాంగులైన) అన్ని రకాలుగా శిక్షణ, సహకారం అందించి సాధారణ పిల్లలకు సమానంగా తీర్చిదిద్దడమే భవిత కేంద్రం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా మెరుగైన మౌళిక సదుపాయాలతో రూపొందించిన పురోగతి పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. వాల్, పెయింటింగ్ బలహీనమైన పిల్లలకు ఫిజియోథెరపీ, వినికిడి, స్పీచ్ థెరపీ మిషనరీ, కృత్రిమ పరికరాలతో అక్కడ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, వసతులపై వివరాలను అడిగి తెలుసు కున్నారు. కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు మెరుగుపరచాలని, వివిధ బోధన ఉపకరణాలతో నాణ్యమైన విద్యను అందించి వారి మానసిక అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొణిజర్ల మండలం చిన్న మునగాల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు,మూడవ తరగతి గదులలో విద్యార్థులు ఇంగ్లీషు అక్షరాలు,పదాల ఉచ్చారణను కలెక్టర్ చదివించారు. అదే ప్రాగణంలో ఉన్న ఆంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణి మహిళలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం, కోడిగుడ్లు అందించాలని సిబ్బందికి సూచించి, రికార్డు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగులైన పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిన్న వయసులోనే ఈ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా తల్లిదండ్రుల అవసరం లేకుండా వారి పనులు వారే చేసుకునే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాల, భవిత కేంద్రాల్లోని దివ్యాంగులైన పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామని, కావాలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక యంత్రాలు, వసతులతో వివిధ వైకల్యం కలిగిన శారీరకంగా బలహీనమైన వారికి ఫిజియోథెరపీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరపి ఇప్పించడం,వినికిడి సక్రమంగా లేని పిల్లలకు వినికిడి పరికరాలు, ప్రత్యేకమైన బోధన ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పురోగతి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను తీర్చిదిద్దాలని తెలిపారు. అధికారులు అంగన్వాడీ, భవిత సెంటర్ ప్రభుత్వ అభివృద్ధి పనులు, భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, శౌచాలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అదే విధంగా నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తేదారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శిధిలావస్థ లో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైన భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏ విషయంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, పాఠశాల ఆదనపు తరగతి గదులు నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్ కుమార్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, కొణిజర్ల మండల విద్యాధికారి అబ్రహం, హెడ్ మాస్టర్ నాగమల్లేశ్వర రావు, ఏఈ సురేష్, సర్పంచ్ పూనాటి బాబురావు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దార్ధ కాలేజీపై గిరిజన బాలిక పిర్యాదు


- పరీక్షల సమయానికి విద్యార్థినికి అడ్మిషన్ లేదంటూ షాక్ ఇచ్చిన కాలేజీ యాజమాన్యం
- కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా మైనర్ గిరిజన బాలికకి ఏడాది చదువు వృధా
- తమ కాలేజీలో చదివినట్టు ఎక్కడ చెప్పొద్దూ అంటూ బెదిరింపులు
- హాల్ టికెట్ కోసం వెళ్లిన విద్యార్థినికి అవమానం
- న్యాయం కావాలంటూ జిల్లా కలెక్టర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారికి పిర్యాదు


















**కొత్తగూడెం, మార్చి 16 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం కార్పొరేషన్, పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో గల ఒక ప్రైవేట్ కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా మైనర్ గిరిజన బాలికకి తీవ్రమైన అన్యాయం జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రైవేట్ కాలేజీలో సంవత్సరం పాటు చదివించిన తరువాత పరీక్ష రాయడానికి హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యా సంవత్సరం వృథా చేసినట్లు ఆరోపిస్తూ బాధిత బాలిక జిల్లా కలెక్టర్ మరియు ఇంటర్మీడియట్ నోడల్ అధికారికి పిర్యాదు చేసింది. పిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం జూలూరుపాడు మండలం, బేతలపాడు గ్రామానికి సమీపంలోని రాసాబండ్ల కోయగూడెంకు చెందిన తాటి అక్షర అనే గిరిజన బాలిక చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి తన అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుకుంటోంది. 2024--25 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన ఆమె ఉన్నత చదువుల కోసం కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంఎల్‌టీ కోర్సులో చేరేందుకు సర్టిఫికెట్లు సమర్పించింది. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కొరకు సర్టిఫికెట్లు అందజేసిన క్రమంలో కొత్తగూడెం పోస్టాఫీస్ పరిధిలో ఉన్న సిద్దార్ధ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పవన్ బాలిక గ్రామానికి వెళ్లి తమ కాలేజీలో ఇంటర్ ఎమ్‌పిహెచ్‌డబ్ల్యూ కోర్సులో చేరాలని ఒత్తిడి తీసుకొచ్చినట్లు పిర్యాదులో పేర్కొంది. బాలికకు హెల్త్ బాగోలేదు అని పేర్కొనడంతో స్లిప్ అడ్మిషన్ కూడా ఉన్నదని అంతే కాకుండా కాలేజీలో చేరితే ఎటువంటి ఫీజులు ఉండవని త్వరగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని నమ్మబలికినట్లు తెలిపింది. అంతేకాకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉన్న విద్యార్థిని సర్టిఫికెట్లు కూడా స్వయంగా తీసుకువచ్చి తమ కాలేజీలో అడ్మిషన్ ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపింది. కళాశాల ప్రిన్సిపాల్ పవన్ మాటలు నమ్మిన విద్యార్థిని అక్షర 2025 జూలై 2న సిద్దార్ధ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో చేరింది. కాలేజీ యాజమాన్యం అడ్మిషన్ పేరుతో రూ.1500 వసూలు చేయడమే కాకుండా యూనిఫాం, ఆన్లైన్ బుకింగ్, బ్యాంక్ అకౌంట్ పేర్లతో మరో రూ.1500 తీసుకున్నట్లు ఆరోపించింది. కాలేజీ యూనిఫాం ఇచ్చి మధ్య మధ్యలో క్లాసులకు రావాలని సూచించినట్లు తెలిపింది. అంతేకాకుండా కొత్తగూడెంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టికల్ ట్రైనింగ్ కూడా చేయించినట్లు తెలిపింది. ఫైనల్ పరీక్షల కోసం హాల్ టికెట్ తీసుకోవాలని కాలేజీ సిబ్బంది పిలవడంతో ఫిబ్రవరి 23న కాలేజీకి వెళ్లినట్లు తెలిపింది. ఆ రోజు హాల్ టికెట్ లేదని చెప్పి మరుసటి రోజు రావాలని కాలేజీ సిబ్బంది సూచించినట్లు పేర్కొంది. ఫిబ్రవరి 24న తన బంధువులతో కలిసి మళ్లీ కాలేజీకి వెళ్లగా సిబ్బంది దురుసుగా ప్రవర్తించి హాల్ టికెట్ ఇవ్వబోమని అసలు కాలేజీలో అడ్మిషన్ లేదని చెప్పినట్లు ఆరోపించింది. సంవత్సరం పాటు చదువు చెప్పి, ఫీజులు వసూలు చేసి ప్రాక్టికల్ ట్రైనింగ్ కూడా చేయించి చివరకు పరీక్ష రాయడానికి అర్హత లేదని చెప్పడం తనను తీవ్రంగా కలచివేసిందని బాధితురాలు వాపోయింది. ప్రిన్సిపాల్ పవన్ గిరిజనులపై అవమానకర వ్యాఖ్యలు చేస్తూ మీ గిరిజనులకు ఏది చెప్పినా అర్థం కాదు మీరు ఎంతలో ఉండాలో అంతలోనే ఉండాలి అంటూ మాట్లాడినట్లు ఆరోపించింది. ఇదే విషయాన్ని ఎక్కడైనా చెబితే చంపేస్తానని బెదిరించినట్లు కూడా పిర్యాదులో పేర్కొంది.

**పరీక్షల ముందు విద్యార్థిని భవిష్యత్తు ప్రశ్నార్థకం**

సంవత్సరం పాటు చదివించి చివరకు పరీక్షకు అనుమతించకపోవడం వల్ల తన విద్యా సంవత్సరం పూర్తిగా వృథా అయిందని పరీక్షల ముందు తన భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని తాటి అక్షర ఆవేదన వ్యక్తం చేసింది. గిరిజన మైనర్ బాలికపై జరిగిన ఈ ఘటనపై సిద్దార్ధ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పవన్ మరియు కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆ బాలిక జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని కోరినట్లు పేర్కొన్నది. తల్లిదండ్రులు లేని గిరిజన బాలికకు జరిగిన ఘటనపై జిల్లా అధికారులు స్పందించి విచారణ జరిపి బాధిత విద్యార్థినికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నేతలు , మహిళా సంఘాల నాయకులు కోరుతున్నారు. కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుంటారా...!.. లేదా...? అన్నది ఇప్పుడు జిల్లా అధికారుల నిర్ణయంపై ఆధారపడి ఉన్నదని స్థానిక గిరిజన ప్రజలు భావిస్తున్నారు.

## ప్రజలకిచ్చిన హామీలపై స్పష్టత ఏదీ?

మొదటిపేజీ తరువాయి..

భర్తీ గురించి లేదని, ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించలేదని తెలిపారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... విశ్రాంత ఉద్యోగులు గోస పడుతున్నారని... ఎన్నేళ్లు అయినా వారికి బెనిఫిట్స్ అందడం లేదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన చట్టాలు ఉన్నప్పటికీ వారికి అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని ఎమ్మెల్యే



విమర్శించారు. బీసీలను పూర్తిగా మోసం చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. సబ్ ప్లాన్ ముచ్చటే లేదన్నారు. ప్రభుత్వ అప్పులపై స్పష్టత లేదని తెలిపారు. గవర్నర్‌తో ప్రభుత్వం ఏదైనా మాట్లాడించేటప్పుడు ఆలోచించాలని.. అన్నీ అవాస్తవాలు, గందరగోళమైన మాటలు మాట్లాడించారని బీజేపీ ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వం విస్మరించినంత మాత్రాన తాము విడిచిపెట్టమని... తెలంగాణ ప్రజల గొంతుకగా బీజేపీ నిలబడి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. సెంబ్లీలో తెలంగాణ గేయం తర్వాత వందేమాతరం గేయాన్ని ఆలపించకుండా ఎంఐఎం ఎమ్మెల్యేలు బయటకు వెళ్లడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని అవమానించారని మండిపడ్డారు. ఎంఐఎం ఎమ్మెల్యేల తీరు సిగ్గుచేటన్నారు. వందేమాతరం వినడానికి ఆసక్తి లేకనా? లేక దేశభక్తి లేకపోవడమా అని ప్రశ్నించారు. వందేమాతరం గేయాన్ని అవమానపరిచిన ఎంఐఎం ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

## సమావేశాలకు ఎమ్మెల్యేలు హాజరుకావాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర



ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు..

మొదటిపేజీ తరువాయి..

ఇళ్లకు, అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లకు పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ఉండాలని ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు తలోగ్గవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు పొంది వాటిలో నివసించకుండా అ÷–దదెకు ఇస్తున్నవారికి, ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచుతున్నవారికి నోటీసులు జారీ చేయాలని , నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు అండర్ టేకింగ్ తీసుకోవాలని సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలోగల కాలనీల్లో ముఖ్యంగా విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజ్ వంటి కనీస వసతులను తప్పని సరిగా కల్పించాలని, ఈ విషయంలో జిహెచ్ ఎంసీ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 22వేల ఇళ్లకు విద్యుత్ మీటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం టవర్లు మొత్తం పూర్తయ్యేవరకూ ఆగకుండా



కేటాయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, ఎంతమంది స్పందించారు అక్కడ నివాసం ఉండకపోవడానికి వారు చెప్పిన కారణాలపై ఆరా తీశారు. 2 బిహెచ్‌కే, జెఎన్ ఆర్.ఎమ్ తదితర పథకాల్లో ఇళ్లు పొంది నివాసం ఉండని ఇళ్లను మే 1వ తేదీ నుంచి పరిశీలించాలని అటువంటి వారికి నోటీసులు ఇచ్చి, స్పందించని పక్షంలో కేటాయింపులను రద్దు చేయాలని స్పష్టం చేశారు. నోటీసులపై స్పందించిన లబ్దిదారుల నుంచి బాండు పేపరుపై తాము ఇక్కడే నివాసం ఉంటామని లేదంటే రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి అప్పగిస్తూ వారి నుంచి హామీ పొందాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు ఆమోదం తెలిపేలా పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు లబ్దిదారులకు కేటాయించాలన్నారు. అదేవిధంగా వివిధ కాలనీల్లో ఉన్న వాణిజ్య సముదాయాలను అ÷–దదె ప్రాతిపదకన గాకుండా వేలం పద్దతిలో వాటిని విక్రయించాలని ఆ విధంగా వచ్చిన డబ్బును అక్కడి సొసైటీ, ప్రభుత్వం పేరిట జాయింట్ అకౌంట్ పేరిట వేయాలన్నారు. అంతేగాక ప్రజా ప్రయోజన కార్యాలయాల కోసం కూడా కొన్నింటిని కేటాయించాలని తెలిపారు. ఈ విషయంలో సహకార శాఖ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, ఎండీ, వీపీ గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా 'ఫార్మర్ కిట్స్'

### 61,125 మంది రైతులకు లబ్ది
### పంపిణీని ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
### జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం కింద పంపిణీ

హైదరాబాద్,మార్చి 16(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన రైతులకు 'ఫార్మర్ కిట్స్' పంపిణీ చేసే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర సచివాలయం నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 489 క్లస్టర్లలో ఈ పంపిణీ జరుగుతుంది. ప్రతి క్లస్టర్‌కు 125 మంది చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61,125 మంది రైతులకు ఈ కిట్లను అందజేయడం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, గుర్తింపు కోసం ఈ కిట్‌లో క్లాత్ బ్యాగ్, క్షేత్ర దర్శిని డైరీ, గుర్తింపు కార్డు, ప్రత్యేక క్యాలెండర్, టోపీ, పెన్ను మరియు చిన్న ప్యాకెట్ డైరీ వంటి వస్తువులు ఉంటాయి. సచివాలయంలో మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఆయా జిల్లాల్లోని రైతు వేదికలలో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రైతులకు ఈ కిట్లను పంపిణీ చేస్తారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

## గవర్నర్ ప్రసంగం డొల్ల..

మొదటిపేజీ తరువాయి..

ఈ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెప్పించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్కీంల గురించి గవర్నర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా సక్కగా రావడం లేదని రైతులు నిలదీస్తు న్నారని వివరించారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి మేము ఇచ్చామని చెప్పుకుంటున్నారు. 12 వేల ఉద్యోగాలు



ప్రసంగంలో లేనే లేదని,ఉన్నదల్లా కాంగ్రెస్ స్కాముల గురించే ఉందని అన్నారు. గవర్నర్ ప్రసంగంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, 6 గ్యారంటీలు, 420 హామీల పై గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500 గురించి ప్రస్తావనే తేలేదని ,రెండేళ్ల నుంచి మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు.
రైతులు, నిరుద్యోగులు వృద్ధులు , వితంతువులు , వికలాంగుల గురించి ప్రస్తావనే తేలేదని ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ తో అబద్ధం చెప్పించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్ట బద్దత కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ముగిసేంత వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపామని వెల్లడించారు. అసెంబ్లీ సాక్షిగా ఆరు గ్యారెంటీలకు చట్ట బద్దత కల్పిస్తామని కాంగ్రెస్ చెప్పిందని, అసెంబ్లీ దేవాలయం లాంటిది, దేవాలయం లాంటి అసెంబ్లీలో అబద్దాలు చెప్పారని ఆరోపించారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో అబద్దాలు చెప్పించారని, అబద్దాలు చెప్పినందుకు గవర్నర్ దేవాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల్లో గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధం చెప్పించిందని ఎమ్మెలేయ పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఆరు గ్యారెంటీ ల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పేర్కొన్నారు. మొదటి వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా అవుతుంది. ఇచ్చిన హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఉంటుందేమో అనుకున్నాం. కాని ఆ ఊసే లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడో బ్జడెట్ ప్రవేశ పెడుతుందని అన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు. రైతు భరోసా ఇస్తున్నాం. రైతుల అకౌంట్లో పడుతుందో, లేదో నాకు తెలియదని రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడారని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి , తులం బంగారం ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదు. ఒకే ఇంట్లో ఇద్దరికి పించన్లు ఇస్తామని చెప్పారు. యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ అంశాలు గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని అన్నారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి యువకులను రెచ్చగొట్టారని ఆరోపించారు.

## కవి నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

మొదటిపేజీ తరువాయి..

సాహిత్యానికి ప్రాంతీయతను అద్దడంలో ఆయనది ప్రత్యేక శైలి. ఈ సంఘం ద్వారా తెలుగు సాహిత్యంలో నూతనవాణి, విభిన్న అభివ్యక్తులు, సామాజిక చైతన్యానికి వేదికైంది. ఈ సంఘం తెలుగు సాహిత్యానికి కొత్త వన్నె తెచ్చి, యువ రచయితలకు ప్రేరణనిస్తూ, తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన సృజనాత్మక రచనల ద్వారా చాటుతూ తెలంగాణ ఉద్యమానికి గొప్ప ఊపునిచ్చింది. ఈ అవార్డు తెచ్చిపెట్టిన 'అనిమేష' కవితా సంపుటి కేవలం అక్షరాల కూర్పు కాదు అది ఒక కాలానికి దర్పణం. ప్రపంచాన్ని వణికించిన కరోనా కాలంలోని సామాజిక పరిస్థితులు, మానవ సంబంధాలు, వలస కూలీల కష్టాలు, ఒంటరితనాన్ని ఈ సంపుటిలో కళ్లకు కట్టారు. 'అనిమేష'లో కరోనా సమయంలో ప్రపంచం ఎదుర్కొన్న సామాజిక, ఆర్థిక, మానవ సంబంధ సమస్యలను నందిని సిధారెడ్డి హృద్యంగా చిత్రీకరించారు. మానవ సంబంధాల విచ్ఛిన్నత, సమాజంలో ఒంటరితనం, ఆందోళన, సామాజిక కలతలను ప్రతిబింబింపజేసే నందిని సిధారెడ్డి కవిత్వం పాఠకులకు ప్రేరణగా నిలుస్తోంది. 'నాగేటి సాల్లళ్ల నా తెలంగాణ' వంటి పాటల ద్వారా తెలంగాణ పల్లె జీవనాన్ని, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాటలు ప్రజలను ఉర్రూతలూగించడమే కాకుండా, స్వరాష్ట్ర ఆకాంక్షను బలోపేతం చేశాయి. తెలంగాణ స్వతంత్ర రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో నందిని సిధారెడ్డి పాటలు, కవిత్వం ద్వారా ప్రజలను ఆలోచింపజేశారు. ఆయన రచనలు రాష్ట్ర ఉద్యమానికి ఉత్సాహాన్ని నింపాయి. ప్రజల సమస్యలను కవిత్వం ద్వారా తెలియజేయడం, ఉద్యమ కవిగా ప్రజల అభిమానాన్ని పొందడం ఈ విధంగా తెలంగాణ ఉద్యమంలో నందిని సిధారెడ్డి కీలక పాత్ర పోషించారు. నందిని సిధారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందడం తెలంగాణ సాహిత్యానికి, సమాజానికి, సాంస్కృతికంగా గర్వకారణమని సాహితీ లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. ఆయన కృషి, తెలుగు సాహిత్యానికి చేసిన విశిష్టమైన సేవలు గుర్తింపుగా నిలిచాయి. తెలంగాణ ఆత్మ, జీవితం, సంస్కృతిని ప్రపంచానికి చాటిన రచయితగా నందిని సిధారెడ్డి ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని సాహితీ లోకం తెలిపింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత, భాషా సాహిత్యాల వికాసం కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీకి తొలి చైర్మన్‌గా నందిని సిధారెడ్డి సేవలు అందించారు. ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక సాహిత్యం వరకు అనేక పుస్తకాలను ఆయన వెలుగులోకి తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా అందించే, అత్యున్నత 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు –2025 ' ఈసారి ప్రముఖ తెలంగాణ కవి, రచయిత, నందిని సిద్దారెడ్డి కి దక్కడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందిని సిద్దారెడ్డిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా సందర్భంగా ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాన్ని, ముఖ్యంగా మానవ సంబంధాల విచ్ఛిన్నతలను కవిత్వం ద్వారా హృద్యంగా చిత్రీకరించిన, దీర్ఘ కవితా సంపుటి ' అనిమేష'కు ఈ అవార్డు రావడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ మట్టివాసన తెలిసిన కవిగా, తన సాహిత్యం ద్వారా తెలంగాణ జీవితాన్ని అక్షరబద్ధం చేసిన తెలంగాణ గర్వించదగ్గ కవి, నందిని సిధారెడ్డి అని కొనియాడారు. మెదక్ జిల్లా కేంద్రంగా మంజీరా రచయితల సంఘం ఏర్పాటుచేసి, అన్ని వర్గాల ప్రజా సమస్యలు, సామాజిక సమానత్వం కోసం రచనలు చేస్తూ తమ కలాన్ని, గళాన్ని విప్పారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తన పాట, సాహిత్యం ద్వారా ప్రజలను ఆలోచింపజేస్తూ, ఉద్యమ కవిగా తెలంగాణ ప్రజల అభిమానాన్ని సిధారెడ్డి చూరగొన్నారని పేర్కొన్నారు. ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం లభించడం యావత్ తెలంగాణకే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి తన తరపున , పార్టీ తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. నందిని సిధారెడ్డి ఆధునిక తెలుగు కవిత్వంలో ఎన్నో పరిశోధనలు చేసి, తన అమూల్యమైన రచనలతో తెలుగు సాహితీ రంగానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. మంజీరా రచయితల సంఘం స్థాపించి తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చిన ఆయన కృషి మరువలేనిదన్నారు. ముఖ్యంగా తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన శక్తివంతమైన పాటలతో చాటుతూ, తెలంగాణ ఉద్యమానికి ఒక గొప్ప ఊపునిచ్చిన ప్రజా కవిగా ఆయనను అభివర్ణించారు. సాహిత్య రంగంలో అత్యున్నత పురస్కారమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సిధారెడ్డి గెలుచుకోవడం వారి సాహిత్య ప్రస్థానానికి దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని తన కలం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన ఆయనకు ఈ పురస్కారం దక్కడం సముచితమని అన్నారు.



## అన్ని రాష్ట్రాల్లోనూ గ్యాస్ నిల్వలు

మొదటిపేజీ తరువాయి..

48 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉందని కేంద్రం వెల్లడించింది. కాగా, ఖతార్ నుండి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన 'శివాలిక్' నౌక సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను పూర్తిగా నిలిపి వేసింది. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు మెల్లమెల్లగా మూతపడుతున్నాయి. హాస్టల్స్ మెనూను పూర్తిగా మార్చేశాయి. కేవలం ఒక కర్రీతో సరిపెడుతున్నాయి. గ్యాస్ కొరత కారణంగా పలు దేవాలయాలు తాత్కాలికంగా ప్రసాదం తయారీని నిలిపివేశాయి. సీఎన్‌జీ బంకుల్లోనూ గ్యాస్ నిల్వలు అడుగంటుతున్నాయి. దీని కారణంగా గ్యాస్‌తో నడిచే వందలాది ఆటోలు నిలిచిపోతున్నాయి. డొమస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగదారులకు కూడా కష్టాలు తప్పటం లేదు. బుకింగ్, డెలివరీ విషయంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారులు గంటల తరబడి క్యూలో వేచి ఉంటున్నారు. యుద్ధ పరిస్థితులకు తోడు.. పండుగ సమయం కావటంతో గ్యాస్ సిలిండర్లకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా జనం గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి సిలిండర్ తీసుకుంటున్నారు.

## హైదరాబాద్ నార్సింగ్‌లో దారుణం

మొదటిపేజీ తరువాయి..

చాక్లెట్ ఇప్పిస్తానంటూ బాలికను నమ్మించి అత్యాచారం చేసి ప్రాణాలు తీశాడు. చిన్నారి ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో రాత్రి 10 గంటలకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో బాలికను కామాంధుడు తీసుకెళ్తున్న దృశ్యాలను గుర్తించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుండెల్ని పిండేసే ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మానవత్వం అనే విషయాన్ని మంట కలుపుతూ కేవలం ఆరేళ్ల వయసున్న ఓ చిన్నారిపై అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. సమాచారం మేరకు నార్సింగిలో నివసించే ఆరేళ్ల బాలిక ఆదివారం సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటూ ఉంది. అయితే ఉన్నట్లుంది కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిన్నారి అదృశ్యంపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాధితురాలి ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఒక వ్యక్తి బాలికకు చాక్లెట్ ఇప్పిస్తానని నమ్మించి, తన వెంట తీసుకువెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. ఈ ఆధారాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి, కొద్దిసేపటికే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967